ఆంధ్ర సేఫ్ కంపెనీ
(H O) విజయవాడ 1
బాంబు విలార రోడ్-విజయవాడ-2
మెయిన్ రోడ్ వీరాం.
ఫోన్ నెం 1441
2002
నేడే సంప్రదించండి

Regd No. M 1118

ఆంధ్రపత్రిక

సంపుటం 49 సంచిక 170

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

కె.వి.ఆర్.గారి
ఆయుర్వేద
మహాభృంగరాజ
తైలము
పెంట్రుకలనురాలనీయదు
తలబాధలనునివారించును

శుక్రవారం 21 9-1962 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

చైనా సభ్యత్వ సమస్యపై సమితిలో తీరిగి చర్చ: సాధ్య సంఘ నిర్ణయం

సోవియెట్ ప్రతిపాదన ఆమోదం

కొమింటాంగ్ ప్రతినిధి ప్రసంగానికి రష్యా అడ్డంకులు·

అధ్యక్షుడు జఫ్రుల్లా మందలింపు

బిక్యరాజ్యసమితి (న్యూయార్క్), సెప్టెంబరు 19:

సమితిలో చైనాకు ఎవరు ప్రాతినిధ్యం వహించాలి? అన్న విషయంపై పూర్తి చర్చ సర్వప్రతినిధిసభలో జరగాలన్న సోవియెట్ ప్రతిపాదనను సాధ్యసంఘం నేటి రాత్రి ఆమోదించింది.

కొమింటాంగ్ చైనా ప్రతినిధి శ్రీ లియు - లియె ప్రసంగానికి అడుగడుగునా అడ్డుతగులుతూ వచ్చిన సోవియట్ ప్రతినిధి శ్రీ వి యస్ సెమనోవ్ ను అధ్యక్షుడు మహమ్మద్ జఫ్రుల్లా ఖాన్ గట్టిగా మందలించాక ఈ నిర్ణయం జరిగింది.

చైనా దౌత్య ప్రతినిధులు తమకు కాముతిస్తే ఎవరికి ప్రాతినిధ్యం వహించాలి రష్యన్ ప్రతినిధులు ఎప్పుడూ వాదిస్తూ వుంటారు. నేటి రాత్రి శ్రీ సెమనోవ్ చెకాశ్లోవేకియా మాట్లాడే వారి ప్రసంగాన్ని తాము వినలేకుండా అడ్డుకున్నామంటూ పెద్దగా ఆక్షేపణ తెలిపారు. "ఏదో వాదనగా [illegible] అన్నారు.

జాతీయ చైనా ప్రతినిధి శ్రీ లియు హాంగ్ కాంగ్ కు చెందినవారి కనుక, పశ్చిమ చైనకు తూర్పు జర్మన్ బలప్రయోగించినగా శ్రీ సెమనోవ్, ఈ పెద్దమనిషి తన్నిమ చెప్పి ప్రతినిధిత్వం కనుక్కున్నా డిక్కడ ఎక్కడ నుంచి తుయవలసిన? అని ప్రశ్నించారు.

మళ్లీ ఇంకా వారి లియు ప్రసంగానికి అడ్డు తగులుతూ శ్రీ జఫ్రుల్లా ఖాన్ "మీరు ఇలా అడ్డు తగలడం ఆక్షేపణలేనా ఎంతమాత్రం భావించ వలసినదేనా మీ!" అని హెచ్చరించారు. ఆయన ఆక్షేపణ అసందర్భంగా వున్నదన్నారు.

పూర్వాహ్నం సమావేశం 4.30 గంటలపేపు జరిగింది. సోవియట్ విమర్శలకు గురయిన శ్రీ లియు విలియు, హాంగ్ కాంగ్ గురించిన పని తి ప్రత్యేక ప్రతినిధి శ్రీ పీ మ్రోజ్ శ్రీ జఫ్రుల్లా సమర్థించారు.

హాంగ్ కాంగ్ పరిస్థితులపై మళ్లీ ప్రసంగిస్తుండగా ఆయన "ప్రయోజనం పొందాడు" అని శ్రీ సెమనోవ్ అభ్యంతరం చెప్పారు. "సమితి ప్రతినిధి తిమ్మక్కి గతి అభిప్రాయాలను వెల్లడించడం లేదు" అని జఫ్రుల్లా సమాధానమిచ్చారు.

31 రాజ్యాలకు సభ్యత్వంగల ఈ సంఘంలో నేడు ప్రాథమిక రాజ్యాలమధ్య జరిగిన విధాన నిర్ణయ తీర్మానాన్ని శ్రీ జఫ్రుల్లా తీర్పులిచ్చారు. సర్వప్రతినిధి సర్వసమీయాలలో బలాలు గురించిన విషయం చేర్చడంపై నిషేధాన్ని చేసేముంగ బాధ్యులే వాదన విడిచిపెట్టారా? అన్న ప్రశ్న గురించి ఈ తీర్మానం వచ్చింది. ఓట్లు సరిసమానమయ్యాయి. గురుగారి హోదాలోనే చివరకు శ్రీ జఫ్రుల్లా బాధ్యులకు వ్యతిరేకంగా తీర్పునిచ్చారు. బాధ్యులే ప్రయోజనాలు చెప్పితింటున్నట్లు ఎక్కడా అందులో పేర్కొనబడలేదు. సమితి అలా విభజించబడుతున్నారు. బాధ్యులే గురించి స్పష్టంగా పేర్కొనవుంటే వారి బాధిత విభాగాలని తాము భావించేవారమని, నిబంధనల ప్రకారం ఈ సంఘానికి విచక్షణాధికారం కలదని చెప్పారు.

బలవాదం గురించి ప్రసంగించి నివ్వాలని పోర్చుగీసు ప్రతినిధి శ్రీ వాస్కోనీరా కోరారు.

కమిటీ బల్లపై పోర్చుగీసు ప్రతినిధి పేరుగల కార్డును ఎవరు వుంచినది అడ్డాయనను ముందుగా అక్కడి ఎవరు తూర్పోనిచ్చినది, తెలుపకోవాలని పోలియట్ తిరిగి శ్రీ మోరజోవ్ కోరగా శ్రీ జఫ్రుల్లా తిరస్కరించారు.

ఈ తీర్మానాలు ఈ ధిక్కారంలో లేకగా పంపాలిందవన్న పోర్చుగీస్ ప్రతినిధి కోరారు. పచివాలయం తిరస్కరించి చేసింది. కనుక దర్యాప్తు చేయాల్సిన పనిమీలేదు" అని వివరించారు.

తిరుగాత గినీ, రష్యాల అధ్యక్షతలను కెక్కచేయకుండా అంగోలా గురించి పోర్చుగీసు ప్రతినిధి వాదన విజయాలని సంఘం 11 రకాల్ల చేదాతో నిర్ణయించింది.

బ్రహ్మపుత్రానదీ మధ్యలో కేంద్ర మంత్రి జాగరణ

జోర్హాట్ (అస్సాం), సెప్టెంబరు 19 కేంద్ర రవాణా శాఖ ఉపమంత్రి శ్రీ వి కే ధిగతతి, వారి బృందము పొంగి ప్రవహిస్తున్న బ్రహ్మపుత్రానదీ మధ్యలో అరచేతి ప్రాణాలు పెట్టుకొని నిన్న రాత్రంతా గడుపవలసి వచ్చింది. అలలు కొడికి ఆటూ యిటూ ఎగిరెగిరి పడుతున్న వారి పడవ ఏటిదాపు మునిగి జారి ఒడ్డాని క్రిది బతి బృందంతా దిగ్భ్రమపడిపోయారు.

శ్రీ ధిగతతి, వారి భార్య కాప్టెన్ రెడ్డియం తి శ్రీ రాధికాల మేజర్, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కేశవ్ ప్రఫుల్ల గోస్వామిగారు పరదలపొరైన ఉన్నాం ప్రాంతాలలో పర్యటిస్తుండగా వారి పడవ వారి రెక్కు కొట్టుకు పోయింది. [illegible] వారిని చివరకు [illegible] అన్నారు.

జాతీయ చైనా ప్రతినిధి శ్రీ లియు హాంగ్ కాంగ్ కు చెందినవారి కనుక, పశ్చిమ చైనకు తూర్పు జర్మన్ బలప్రయోగించినగా శ్రీ సెమనోవ్, ఈ పెద్దమనిషి తన్నిమ చెప్పి ప్రతినిధిత్వం కనుక్కున్నా డిక్కడ ఎక్కడ నుంచి తుయవలసిన? అని ప్రశ్నించారు.

మళ్లీ ఇంకా వారి లియు ప్రసంగానికి

హైదరాబాద్‌లో అతివృష్టి ఫలితంగా అప్పల్ గండ్ వంతెన బాగా దెబ్బతిన్నది. మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ అలిపాటి కార్మికశాఖమంత్రి శ్రీ గురుమూర్తి పోలీసు అధికారులు వంతెనను తనిఖీచేస్తున్న దృశ్యం [మరికొన్ని చిత్రాలు 3 వ పేజీలో]

7 కోట్లతో మూడేళ్లలో మశూచి నిర్మూలన

43 కోట్ల ప్రజలకు టీకాలు వేయ తలపెట్టిన కార్యక్రమం కేంద్ర ఆరోగ్యమంత్రి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:

వచ్చే మూడేళ్ళలో మశూచి వ్యాధిని నిర్మూలించేందుకు రు 7 కోట్లు ఖర్చులో తలపెట్టిన మూడుఉమ్మడి టీకాలు కార్యక్రమంవల్ల దేశంలోని 43 కోట్ల 90 లక్షలమంది ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది.

కేంద్ర ఆరోగ్యమంత్రి డా॥ సుశీలా నయ్యర్, ప్రత్యేకంగా ఏర్పాటైన పత్రికావిలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ ఈ పంథతి చెప్పారు. టీకాల కార్యక్రమం నిజ రాష్ట్రాల్ని మూడు దశలలో ఏడూ తిరి ప్రతిఘటనకు ఎదురైనా నిర్బంధంగా టీకాలు వేయ జాతి నిర్ణయం తీసుకుంటే బలవిపత్తుందని ఆమె వివరించారు.

కాని ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి టీకాలు వేయించుకుంటారని తమకు నమ్మకం ఉన్నదనీ, దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని పటిష్టతతో అమలు పరిచేందుకు బలమైన చర్యలు తీసుకుంటున్నామనీ మంత్రి తెలియజేశారు. ఈ సందర్భంలో పంచాయతీల, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంకూడా స్వీకరిస్తున్నామన్నారు.

టీకాలు ప్రాముఖ్యాన్ని ప్రజల దృష్టికి తెచ్చేందుకు సెప్టెంబరు 26 న జాతీయ మశూచి నిర్మూలన దినోత్సవం జరుగుతుంది.

కార్యక్రమాన్ని సంపూర్ణంగా అమలు జరపటానికి కావలసినంత టీకాల మందు నిల్వలు గోదాంలో ఉంటవని డా॥ నయ్యర్ చెప్పారు. పోలియట్ యూనియన్ నుంచి విరివిగా లభించే 25 కోట్ల మోతాదుల మందు కాక దేశంలోని 13 ఆరోగ్య సంస్థలూ కలిసి సంవత్సరానికి 8 కోట్ల 50 లక్షల మోతాదుల చొప్పున మందు తయారు చేయగలవన్నారు. ఇందుకుగాను సమితి శిక్షణసంస్థ సమితి సహకారంతో ఆరోగ్య సంస్థలను అభివృద్ధిపరచటం జరిగిందన్నారు.

పట్వాడనగర్ (పెప్సూ) టీకాల సంస్థ ఘనీభవించిన టీకాల మందును ప్రయోగాత్మకంగా అప్పటికే తయారు చేసింది. అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ సి ఐ డి 480 నిధులనుంచి ఈ జాతీయ కార్యక్రమానికి కోటి రూపాయలు అందజేసింది.

మశూచివ్యాధి నిర్మూలక కార్యక్రమం ప్రధానాన్ని వివరిస్తూ ప్రధాని శ్రీ జవహర్ లాల్ నెహ్రూ మరియు ముఖ్యమంత్రులకు రాసిన లేఖలు వారికి ఈ కార్యక్రమంలోనే పేటాయించిన నిధులను ఇతర పథకాలకు మరల్చరాదని ప్రణాళికాసంఘం రాష్ట్రాలకు సూచించిందనీ డా॥ ఆరోగ్యమంత్రి వివరించారు.

పట్టభద్రులైన 16 గురు కాన్‌స్టేబుల్స్

బెంగుళూరు, సెప్టెంబరు 19 మైసూరు రాష్ట్రంలో 16 మంది పట్టభద్రులు కాన్‌స్టేబుల్స్‌గా పనిచేస్తున్నారని అంతరంగిక శాఖామంత్రి శ్రీ ఆర్ ఎం పాటిల్ శాసన సభలో ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా ఇచ్చిన సమాధానం తెలుపుతున్నది.

ఈ 16 మందిలో ముగ్గురు పట్టభద్రులు ఉత్తర కన్నడ జిల్లాలో పనిచేస్తున్నారని శ్రీ పాటిల్ చెప్పారు.

వీరి ప్రమోషన్లకు సంబంధించిన మరో ప్రశ్నకు సమాధానం చెబుతూ మార్పులు నిబంధనలను పరిశీలించి అర్హత గలవారిని హెడ్ కానిస్టేబుల్స్‌గా ప్రమోట్ చేయటం జరుగుతుందని ఆయన వివరించారు.

దొంగకరెన్సీ నోట్లు ముద్రణ

అంతర్రాష్ట్ర ముఠా ఆచూకీ బెంగుళూరులో అరెస్టులు

బెంగుళూరు, సెప్టెంబరు 20 మరు మహాయల దొంగకరెన్సీ నోట్లు ముద్రించి మైసూరు, ఆంధ్ర, మద్రాసులలో ప్రచారంలో పెడుతున్న అంతర్రాష్ట్రీయ ముఠాను మైసూరు పోలీసులు కనుగొన్నారని పత్రికా పోలీసులద్వారా వీరి ఆచూకీ తీశారని దీనిని కనుగొన్న మైసూరు పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ పి చాండీ కేడిప్పట్ వెల్లడించారు.

ఈ సందర్భంలో నే బళ్లారిలో రెండు చిన్న ముద్రణాలయాలను కనుగొన్నారు. గతవారం బెంగుళూరులో ఒక ఇంటిమీద దాడిచేసి ముగ్గురిని పట్టుకున్నారు. బందిరూపాయలనోట్లు పదకొండు స్వాధీనం చేసుకున్నారు.

(స్వ వి)

మహోధృతంగా గోదావరి పొంగు

పంతెనపై రైళ్లవేగం తగ్గింపు

నదిలో పడవప్రయాణాలు బంద్

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, సెప్టెంబరు 20 — గోదావరినది మూడు రోజులుగా పొంగుతున్నది. గంటకు రెండు అంగుళాల చొప్పున నీటిమట్టం పెరుగుతున్నది.

రెవెన్యూ పోలీసు, ఇరిగేషన్ శాఖల ఉద్యోగులందరూ పనిచేయటం వెంటవుండి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాకలెక్టరు శ్రీ కాంతారావు, కన్సర్వేటరీ శ్రీ మోజెస్ కూడా పరిస్థితిని పరిశీలిస్తూ, పరిస్థితి క్షీణించకుండా చూస్తున్నారు. ఆందోళనకు అవకాశం లేదని, నీటిమట్టం సురక్షితమైనదని, పడవ ప్రయాణాలు నిలిపివేయడం జరుగుతుందని భావిస్తున్నారు.

నేటి ఉదయం 9 గంటలకు ధవళేశ్వరం ఆనకట్టపై గోదావరి నీరు మట్టము 15.1 అడుగులు చేరుకున్నది. అదనంగా గత 46 గంటలలో గోదావరి నీటిమట్టము 5 అడుగుల 8 అంగుళాలు పెరిగిందన్నమాట. గోదావరి రెవెన్యూ డివిజన్ పరిధి నీటిమట్టము 61 అడుగులు. ఇది గత మూడు రోజులలో నీటి మట్టము కంటే ఒక అడుగు ఎక్కువ. 1958 లో పొంగిన ప్రమాద స్థాయి 65 అడుగులకు 46 అడుగులు తక్కువ.

గోదావరిలో వరదలప్రాయి తగ్గినప్పటికీ పంటపొలాలు నీటిలోనే మునిగి వుండటం వల్ల ఇప్పటికీ ఆందోళన తగ్గలేదు. ఇప్పటికే పంటపొలాలు, తోటలు, ఇళ్లు, పశువులు, పశుగ్రాసం, ఆస్తి నష్టం ఎంతో జరిగినట్లు అంచనా వేస్తున్నారు.

ఉత్తర కోస్తాలో భారీ వర్షసూచన

మద్రాసు సెప్టెంబరు 20 ఆంధ్రప్రదేశ్ ఉత్తర కోస్తా ప్రాంతంలో రాబోయే 48 గంటలలో భారీవర్షాలు పడే సూచనలున్నవని వాతావరణ పరిశోధనాలయం వారు తెలుపుతున్నారు. నెల్లూరు, గుంటూరు జిల్లాలలోని కోస్తాతీరాలలోను, తెలంగాణాలో వాలాంగోట్టా, రాయలసీమలో అక్కడక్కడా వర్షాలు పడవచ్చు.

రాయలసీమలో వాతావరణం పొడిగానుంది. నేటి ఉదయం 8-30 గంటకు కెలూరు భద్రాచలం రోడ్డు మధ్యం నిజామాబాద్‌లో ఒక్కొక్క సెంటిమీటరు చొప్పున వానపడింది.

శ్రీకాకుళం విశాఖపట్నం తూర్పు గోదావరి జిల్లాలలో పలుచోట్ల భారీ వర్షాలు పడవచ్చు.

లూనోపంచి విడిది వైద్యాలను ఉపసంహరించాలని జి సి పాల్ 14 న జ్ఞాపకమ్మగా జరిగిన ఒడంబడిక ప్రకారం అమెరికా వైద్యాలు రెండిన రెండవబట్టు లూనోపంచి బయలు దేరి వెళ్లిపోయింది.

ఆకాశంలో రష్యా అణ్వాస్త్రం పరీక్ష

28 టన్నుల శక్తిగలదై వుంటుందని వెల్లడి. వాతావరణంలో తీవ్రకంపనాలు

వాషింగ్టన్, సెప్టెంబరు 19:

రష్యా నేడు వాతావరణంలో కొన్ని మెగాటన్నుల అణ్వాస్త్రాన్ని ప్రేల్చిందని ఆగస్టు 5 వ తేదీన అణ్వాస్త్ర పరీక్షలు ప్రారంభించిన తరువాత రష్యా ప్రేల్చిన పెద్ద అణ్వాస్త్రాలలో యిది రెండవదని అణుశక్తి సంఘం ప్రకటించింది.

అమ్మకటికో తోనినోవాయా తెలియా పరిసరాల్లో జరిగిన నేటి అణ్వాస్త్ర పరీక్ష 14 వ దని, గత 5 రోజులలో జరిగిన అనేక మెగాటన్నుల శక్తిగల అణ్వాస్త్ర పరీక్షలలో వాలంగదని అణుశక్తి సంఘం ప్రకటనలో పేర్కొనబడింది.

ఒక మెగాటన్ను 10 లక్షలటన్నుల టి ఎన్ టి కి సమానము. ప్రస్తుతము రష్యా జరుపుతున్న అణ్వాస్త్ర పరీక్షలలో ఆగస్టు 5 వ తేదీన ప్రేల్చిన అణ్వాస్త్రమే అన్నిటికంటె పెద్దదని తెలుస్తున్నది.

హార్వర్డ్ కెమికల్ కాలేజీ వారు గ్రీన్విచ్ కాలమానం ప్రకారం 11 గంటలకు రష్యాఅణ్వాస్త్రపరీక్ష ఫలితంగా ఏర్పడిన వాతావరణ కంపనాలను పసిగట్టారు. ఆరికార్డులనుబట్టి రష్యా ప్రేల్చిన అణ్వాస్త్రము 4 మెగాటన్నులకన్న వుంటుందని వారు వెల్లడించారు. వాతావరణంలోని కంపనాలు అసాధారణమైనవిగా వచ్చాయని రష్యా ప్రేల్చిన అణ్వాస్త్రము కొన్ని మెగాటన్నుల శక్తిగలదైనదని జపాన్ కేంద్ర వాతావరణ పరిశోధనాలయం వారు చెప్పారు.

సమితి రాజకీయ సంఘం

బిక్యరాజ్యసమితి, సెప్టెంబరు 19 బిక్యరాజ్యసమితి రాజకీయసంఘం ఆశ్చర్యకరంగా నూడాన్ ముఖ్య ప్రతినిధి శ్రీ ఒమాల్ అబ్దుల్ ఎన్నికైనారు.

సమితి ధర్మకర్త ధర్మపరిపాలన సంఘం అధ్యక్షుడుగా న్యూజిలాండ్ ప్రతినిధి ఫ్రాంక్ అల్లాండీక్లో ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

సమితి ప్రత్యేక రాజకీయ సంఘం అధ్యక్షుడుగా ఈక్వెడార్ ప్రతినిధి లియోనార్డ్ కెనెస్ ఎన్నికైనారు. అధికారిక వ్యవహారాల సంఘ అధ్యక్షుడుగా నార్వేకు చెందిన వ్యక్తి (శ్రీ కొలెండ్) ఎన్నికైనారు.

విజయవాడ చైర్మన్ పదవికి కాంగ్రెస్ అభ్యర్థిగా ఖుద్దూస్

కౌన్సిలర్ల మెజారిటీ అభిప్రాయాన్ని సారం నిర్ణయం. శ్రీ ఎం.ఆర్. అప్పారావు ప్రకటన

విజయవాడ, సెప్టెంబరు 20 విజయవాడ పురపాలకసంఘ అధ్యక్షపదవికి కాంగ్రెసు అభ్యర్థిగా 5 ఎం ఎ ఖుద్దూస్‌ను నిర్ణయించినట్లు పి కే కే ప్రతినిధిగా ఇక్కడకు వచ్చిన కృష్ణా కాంగ్రెసుఅధ్యక్షుడు ఎం ఆర్ అప్పారావు తెలిపారు. ప్రతిపక్ష ప్రతినిధులు తెలిపారు. ఈ ఉదయం ప్రభుత్వ అతిథి భవనంలో కాంగ్రెసుపార్టీ కౌన్సిలర్ల సమావేశాన్ని ఎం ఆర్ అప్పారావు ఏర్పాటుచేశారు. దీనిలో కాంగ్రెస్ తరపున ఎన్నికైన 19 మంది కౌన్సిలర్లు పురపాలకమంత్రి శ్రీ అలిపాటి వెంకటరామయ్య గారు కూడా పాల్గొనారు.

అధ్యక్షుడు పదవికి అభ్యర్థి విషయమై కౌన్సిలర్ల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. మెజారిటీ అభిప్రాయం ప్రకారం అప్పారావు ఈ నిర్ణయం చేసినట్లు చెప్పారు.

ప్లేగ్ నిరోధకచర్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19: ఇటీవల కాటంలో ప్లేగ్ వ్యాధి రాకపోకటం కల్లజలంగా కానిపి విగ్రహించేశారు. తక్కువగా ఉన్నదనీ వ్యాధి ముప్పు రాకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవలసి వచ్చిందనీ పరిణామాలు సంభవించవచ్చనీ భారతదేశం నేడు ప్రపంచ ఆరోగ్య సంస్థకు విజ్ఞప్తి చేసింది.

ఆరోగ్యశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎం సి చిద్దా తమ్మేళి ప్రపంచ ఆరోగ్య సంస్థ కార్యాలయం 15 వ ప్రాంతీయ సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ, ఇటీవల జరిగిన పరిశోధన కల్లు ఆంధ్ర మద్రాసు, మైసూరు రాష్ట్రాలలో ప్లేగ్ వ్యాధి అధికంగా ప్రబలిన సూచన కనిపించిందన్నారు.

1961 ఆగస్టు-1962 ఆగస్టు మధ్య కాలంలో ఆ ప్రాంతంలో ఆరోగ్య పరిస్థితిని సమీక్షించి ప్రాంతీయ డైరెక్టర్ సమర్పించిన వార్షిక నివేదికను సమావేశం పరిశీలించింది.

ప్లేగ్ వ్యాధి నిరోధానికి ప్రభుత్వం తలపెట్టిన చర్యలను ప్రపంచ ఆరోగ్య సంస్థ కొనియాడుతూ కరిచింది లదని సంస్థ ప్రాంతీయ డైరెక్టరు డా॥ కె మేనన్ పోర్చుగీసుకు ఇచ్చారు.

సత్వరాభివృద్ధిద్వారానే భారత ప్రజాస్వామ్యానికి రక్షణ

3 వ ప్రణాళికకు విదేశాలు సకాలంలో సరైన మొత్తమివ్వాలని మొరార్జీ విజ్ఞప్తి

వాషింగ్టన్, సెప్టెంబరు 20:

సత్వర ఆర్థికాభివృద్ధిని సాధించటంద్వారానే "ప్రజాస్వామ్య విలువలను, వ్యవస్థలను పరిరక్షించి, పటిష్టం చేయాలని భారత దేశం ఆశిస్తున్నదని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు ఇక్కడ నేషనల్ క్లబ్ ఏర్పాటుచేసిన విందు సందర్భంలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

ఆసియా ఆఫ్రికా లాటిన్ అమెరికా దేశాలు భవిష్యత్తులో ఎలా ఉంటవో నేడు భారతదేశం సూచిస్తున్నదని కూడా శ్రీ మొరార్జీ వివరించారు.

"ప్రజా స్వామ్యం అంటే కేవలం ఓటు బలి పెట్టడం లక్ష్యం అని నేను భావించటంలేదు. కాని అధిక సంఖ్యాకులైన ప్రజలకు, తమ కాళ్లపైనా భావితరం వారి కాళ్ళపైనా నిలబడేటంటే మెరుగైన జీవన ప్రమాణాలు అనుభవించగలరనే ఆశ లేకపోయినప్పుడు సమాజ వ్యవస్థే కుప్పకూలిపోతుంది" అని వారు అన్నారు.

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలోని వెనుకబడిన దేశాలకు అన్ని రంగాలలోను అభివృద్ధి పరచవలసిన సమస్య ఇంకా ప్రధాన సమస్యగానే ఉన్నదని శ్రీ మొరార్జీ తెల్పారు. భారతదేశం గత 10 ఏళ్లలో చెప్పుకోదగిన ప్రగతిని సాధించినప్పటికీ ఇంకా అతి పేదదేశం గానే ఉన్నదనీ, పగటుపూట నుమారు 70 కోట్లమంది ఆకలితో పస్తున్నదనీ అన్నారు.

"భారత ఆర్థిక వ్యవస్థలో దశాబ్దాలుగా కనిపించిన స్థబ్దత తొలగిపోయి, ఇప్పుడు సత్వరాభివృద్ధికి అనుకూల వాతావరణం ఏర్పడింది. ఆర్థిక వ్యవస్థకు పునాది అనతిగల పరిణామం బాగా పటిష్టం అయ్యాయి. నీటి పారుదల, విద్యుచ్ఛక్తి, రవాణా వసతి పాయాలు వ్యవసాయోత్పత్తి తగినంతగా పెరుగకపోయినా మొత్తమీద పెరుగుదల వైఖరి కనిపించింది. అభివృద్ధిని సాధించాలన్న ఆకాంక్ష ప్రయత్నం, దేశంలో వ్యాప్తమవుతున్నాయి" అని శ్రీ దేశాయ్ చెప్పారు.

4200 కోట్ల డాలర్ల ఖర్చుతో భారతదేశం తలపెట్టిన తృతీయ పంచవర్ష ప్రణాళికను అమలుచేయటం సామాన్యమైన వ్యవహారం కాదనీ ఇందుకు అంతరంగికంగా సాధన సంపత్తిని సమకూర్చుకోటం తోపాటు పరకాలంలో తగినంత విదేశీ సహాయం పొందాలనీ ఆర్థిక మంత్రి అన్నారు.

"అంతరంగిక సాధన సంపత్తిని సమకూర్చుకోవడానికి భారతదేశం కాయకష్టపడుతూ పాటుపడుతోంది. ప్రణాళిక అమలుకు కావలసిన 2200 కోట్ల డాలర్ల లో సుమారు 75 శాతంలు దేశంలోనే సేకరించటం జరుగుతుంది. అదనపు పన్నులద్వారా సేకరించవలసిన 1100 కోట్ల డాలర్లలో 800 కోట్ల మేరకు ప్రణాళిక మొదటి రెండుసంవత్సరాలలో తీసుకున్న చర్యలద్వారానే లభిస్తుంది" అని శ్రీ దేశాయ్ వివరించారు.

విదేశీ సహాయంమీద ఆధారపడటం దాని భారతదేశం ఆదుర్దా పడుతున్నదనీ, కాని ఈ విషయం ఎవరు మతి, దినుమతి విధానాలకు సంబంధించిన సమస్యలతో ముడిపడి ఉన్నదన్నారు. "దినుసులను, అత్యవసర పైన వాటికి పరిమితం చేసుకుని ఎగుమతులను అభివృద్ధిపరచుకునేందుకు భారతదేశం ప్రయత్నిస్తున్నది. కాని ఈ కృషి ఎంతవరకూ ఫలప్రదమవుతుందో అభివృద్ధి చెందిన దేశాలు అనుసరించే వాణిజ్య విధానాలమీద చాలావరకూ ఆధారపడి ఉంటుంది" అని ఆయన తెల్పారు.

"ఈ ప్రణాళిక అమలుకు కావలసిన 560 కోట్ల డాలర్ల విదేశీ సహాయంలో "ఎయిడ్ ఇండియా క్లబ్," మిత్రదేశాలు ఇంతవరకూ 800 కోట్ల డాలర్లు ఇవ్వజూపాయి. మిగతా మొత్తాలు సేకరించవలసి వస్తే మేము జరుపుతున్న కృషి జయప్రదం కాగలదని ఆశిస్తున్నాము."

మహాభారతంలో గోదావరి పొంగు

పంతెనపై రైళ్లవేగం తగ్గింపు

నదిలో పడవప్రయాణాలు బంద్

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, సెప్టెంబరు 20 — గోదావరినది మూడు రోజులుగా పొంగుతున్నది. గంటకు రెండు అంగుళాల చొప్పున నీటిమట్టం పెరుగుతున్నది.

రెవెన్యూ పోలీసు, ఇరిగేషన్ శాఖల ఉద్యోగులందరూ పనిచేయటం వెంటవుండి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాకలెక్టరు శ్రీ కాంతారావు, కన్సర్వేటరీ శ్రీ మోజెస్ కూడా పరిస్థితిని పరిశీలిస్తూ, పరిస్థితి క్షీణించకుండా చూస్తున్నారు. ఆందోళనకు అవకాశం లేదని, నీటిమట్టం సురక్షితమైనదని, పడవ ప్రయాణాలు నిలిపివేయడం జరుగుతుందని భావిస్తున్నారు.

నేటి ఉదయం 9 గంటలకు ధవళేశ్వరం ఆనకట్టపై గోదావరి నీరు మట్టము 15.1 అడుగులు చేరుకున్నది. అదనంగా గత 46 గంటలలో గోదావరి నీటిమట్టము 5 అడుగుల 8 అంగుళాలు పెరిగిందన్నమాట. గోదావరి రెవెన్యూ డివిజన్ పరిధి నీటిమట్టము 61 అడుగులు. ఇది గత మూడు రోజులలో నీటి మట్టము కంటే ఒక అడుగు ఎక్కువ. 1958 లో పొంగిన ప్రమాద స్థాయి 65 అడుగులకు 46 అడుగులు తక్కువ.

గోదావరిలో వరదలప్రాయి తగ్గినప్పటికీ పంటపొలాలు నీటిలోనే మునిగి వుండటంవల్ల ఇప్పటికీ ఆందోళన తగ్గలేదు. ఇప్పటికే పంటపొలాలు, తోటలు, ఇళ్లు, పశువులు, పశుగ్రాసం, ఆస్తి నష్టం ఎంతో జరిగినట్లు అంచనా వేస్తున్నారు.

కాకినాడ దగ్గర 7-గురు పల్లెకార్లు సముద్రంపాలు

శనివారంనాడు చేపలను పట్టుకోడానికి వెళ్లి ఇంతవరకు తిరిగిరానందువల్ల ఆందోళన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 19 కాకినాడ రేవుకు సమీపంలో నున్న బలుసు తిప్ప మోగానుంచి మొన్న శనివారంనాడు చేపను పట్టడానికి సముద్రంమీదకు పోయిన 7 గురు పల్లెకార్లు ఇంతవరకు తిరిగి రానికారణంచేత వారు సముద్రం పాలై వుండవచ్చు భావించబడుతున్నది.

ఇక్కడి కొన్ని రోజులుగా సముద్రం ఏమీ బాగుండటంలేదు. దానిలో చేపలు పట్టడానికిపోయి ఈ 7 గురు ఆదివారంనాడు మాత్రం కన్పించారు. అతిశ్వర్ర ముంచి కన్పించడంలేదు. అందువల్ల వారు సముద్రం పాలై పోయిరానేవున్న అభిప్రాయం వీర్పడే పోయింది.

పత్తి నూళ్లు

చేతి మగ్గము, మర మగ్గము, అల్లిక మగ్గములకు అన్ని రకములైన నూళ్లు లభించును.

మధుర మిల్సు కంపెనీ లిమిటెడ్.

ఫోన్: 3251 (6 లైనులు) | మధురై కలిగ ఇండియా | తంతి: "HARVEY"

మిల్లులు: మధురై, తుటికొరిన్, అంబాసముద్రం (మద్రాస్ స్టేట్) సిరాంపూర్ (పశ్చిమ బెంగాల్)

5,00,000 మర కదుళ్లు 100 నెం. వరకు నూలు

సప్లయిచేయగల నూళ్లు: మడత నూళ్లు, చిక్కులేని నూళ్లు, అల్లిక నూళ్లు, కోన్, బీమ్, తంతె నూళ్లు, ఒంటి మరియు మడత నూళ్లు, మడత నూళ్లకు క్రాస్‌బాల్ మట్టలు తయారుచేయబడును.

ప్రత్యేకతలు: పగ్గములు — హీల్డు — కౌచావాస్ — నాడా బెల్టింగ్ డక్ — టైర్ కార్డ్ — కుట్టు దారములు

పారిశ్రామిక పరుపులు: టైర్ కార్డ్ రాప్ షీట్సు — కౌచ్ వాసెస్ — బోర్డ్ & సాఫ్ట్ — డక్స్ — మల్టీ — ప్లై & కార్డ్ నూళ్ళు.

మేనేజింగ్ ఏజెంట్లు:

ఏ. & ఎఫ్. హారీస్ లిమిటెడ్.,

ఫోన్. 2421 (4 లైనులు) | పొండ్యన్ బిల్డింగు, మధురై | దక్షిణ ఇండియా | తంతి: 'HARVE.

టెండరు నోటీసు నెం. 3

కాట్రాపల్లి పబ్లిక్ వర్క్సు శాఖ, రైల్వేలు, కేంద్ర పబ్లిక్ వర్క్సు శాఖలందు రిజిస్టరైన కంట్రాక్టర్లనుండియు మరియు గొప్ప సంస్థలనుండి మూసుకొట్టి పల్లి, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ వద్ద సివిక్ సెంటర్ డ్రగ్స్ ప్రాజెక్టుయొక్క పనులు చేయుటకు సీలువేయబడిన టెండర్లు ఆహ్వానించ గోరడమైనది.

క్ర. నెం.	పనిపేరు	కంట్రాక్టు నమూనా విలువ	కంట్రాక్టు విధము	టెండరు పెడ్యూలు ఎత్తివ్వు తేదీ	టెండరు పెట్టుటకు ఎం.డి. ద్వారా టెండరు డాక్యుమెంట్లు కొనవలసిన తేదీ	పని పూర్తి చేయవలసిన కాలం
1.	ఫ్యాక్టరీ ప్రాంతమందు మట్టిపని చదిలచేయుట	రు. 1,27,000	కె-2 ఎల్. ఎస్.	రు. 3,175	రు. 5-10 పని పై 10-20	4 నెలలు
2.	ఫ్యాక్టరీ ప్రాంతమందు బహిరంగఫ్లోరనిర్మాణం	9,50,000		23,750		9 నెలలు

1. టెండర్లు తేదీ 1-10-62 సా॥ 3-30 గం॥ వరకు అందుకోబడును.
2. తిరుత పంతకు పుదారునిచేత తేదీ 1-10-62 సా॥ 4 గంటలకు టెండర్లు తెరువబడును.
3. షెడ్యూలు మరియు స్పెసిఫికేషన్లు బస్తీలాలతో గూడిన టెండరు ఫారములు తేదీ 15-9-62 నుండి 29-9-62 వరకు ఆఫీసు గంటలలో, పనిచేయు దినములలో అమ్మబడును.
4. ఇ.ఎస్.కంట్రాక్టు క్లియరెన్సు సర్టిఫికేటు సమర్పించిన కంట్రాక్టర్లు మాత్రమే పైపనికి టెండర్లు పెట్టుటకొన అర్హులు.
5. హైదరాబాదు డివిజనల్ స్టాండర్డు స్పెసిఫికేషన్ప్రకారము యీ పని జరిపింపబడును.
6. ఒకటి లేక రెండు పనులకు కంట్రాక్టరు టెండరు పెట్టవచ్చును.
7. ఎర్నెస్టుమొత్తమును "ఇండియన్ డ్రగ్స్ & ఫార్మస్యూటికల్స్ లి॥" పేరుమీద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వద్ద చెల్లింపబడెను. ఈ మొత్తము పై పేరుమీద డ్రాఫ్టుద్వారా కూడ చెల్లింపవచ్చును కాని చెక్కులు అంగీకరింపబడవు.

ఫోర్ ఇండియన్ డ్రగ్స్ & ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్,
గాంధిభవన్, హైదరాబాద్ — ఎ.పి., } (జి. వీరనాథ్ రావు), ప్రాజెక్టు ఇంజనీర్, సింథటిక్ డ్రగ్స్ ప్రాజెక్టు.

R.C. No. 25694—D3-60 DATED 4—9—62

బిడ్ టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్; హైవేసు డిపార్టుమెంటు

1. ఈక్రింద నుదహరించబడిన పనులకు సీలు చేసిన టెండర్లు నిర్ణీత ఫారములలో కాకినాడ సర్కిలు, హైవేసు, సూపరింటెండింగు ఇంజనీరు వారిచే 7-11-62 తేదీ బుధవారము మధ్యాహ్నము 3-30 (I.S.T) గంటలవరకు తీసుకొనబడును. ఆ రోజుకే మధ్యాహ్నము 3-45 (I.S.T.) గంటలకు టెండర్లు తెరువబడును.
2. టెండరు పెట్టదలచువారు ప్రతి పని కొరకు గా నడపరించబడిన టెండరు షెడ్యూలు పెట్టు ఖరీదు పేల్చు టాక్సుతో అదట నడపరించిన హైవేసు, డివిజనల్ ఇంజనీరువారి పేరున (హైవేసు III Other Remittances) శాఖకు (హెడ్‌లో చలాన కట్టి సదరు చలానా జతపరచబడిన పరిశ్రమమీద టెండరు షెడ్యూలు పెట్టులు, కాకినాడ, హైవేసు సర్కిలు ఆఫీసు, మేనేజరువారివద్దనుండి తి 15-10-62 వగలు 10-30 గంటల నుండి తేది 6-11-62 సాయంత్రము 5 గంటల వరకు పొందవచ్చును. టెండరు షెడ్యూలు పెట్టు ఖరీదు ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు. పని పూర్తి చేయు కాలము ఆయా పనుల కొరకు గా నడపరించబడినది. టెండరు L.S. కాంట్రాక్టు పద్ధతిమీద పంపబడెను.

క్ర. నెం.	పనిచేయుట వివరము	ప్రస్తుత ధరావతు మొత్తము	టెండరు షెడ్యూలు పెట్టు ఖరీదు అమ్మకపు పన్నుతో సహా	పనికి సంబంధించిన డివిజనల్ ఇంజనీరువారు పేరు	పని పూర్తి చేయు కాలం
(1)	(2)	(3)	(4)	(5)	(6)
1.	తూర్పుగోదావరిజిల్లాలో 5 వ నెంబరు జాతీయ రహదారి డైవర్షనులో గన్నవరము కాలువపై కంకర నిర్మాణము ...	రు. 4,400/-	రు. పన్నె 25-50	డివిజనల్ ఇంజనీరు హైవేస్, రేవులపై హైవేసు డివర్షన్ డివిజన్, రాజమండ్రి	- పదుకొనిమిది మూడ మలు
2.	తూర్పుగోదావరిజిల్లాలో 5 వ నెంబరు జాతీయ రహదారి డైవర్షనులో అనపర్తి పురము కాలువపై కంకర నిర్మాణము	3,700/-	25-50	—డిటో—	—డిటో—
3.	తూర్పుగోదావరిజిల్లాలో 5వ నెంబరు జాతీయరహదారి డైవర్షనులో పేరుగిరిపద్ద హైమర్లు కోటకాలువపై కంకర నిర్మాణము	6,410/-	51-00	—డిటో—	రెండు సంవత్సరములు
4.	ఖండవల్లి తాడేపల్లిగూడెం రోడ్డు 1/7+300 నుంచి 2/7+270 వరకు అగ్రిగేటింగు పని చేయుటకు (5 వ నెంబరు జాతీయ రహదారి డైవర్షను, పశ్చిమ గోదావరి జిల్లా)	1,540/-	15-30	—డిటో—	ఒక్క సంవత్సరం

(సం) ఆర్. రామమోహనరావు,
సూపరింటెండింగు ఇంజనీరు, హైవేసు కాకినాడ సర్కిలు, కాకినాడ.

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, సెప్టెంబర్ 19: అక్టోబర్ వాయిదాధరలు తూనెకు ఇలా వున్నవి:

ప్రారంభం ధర	33 23
ముగింపు ధర	33 40

ప్రకటన

ముక్తేశ్వరం (తూర్పు గోదావరి జిల్లా)లో ఆంధ్రపత్రిక, చిత్ర వార పత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు శ్రీ పసుపులుంటులపట్టాభిరామయ్యగారిద్వారా శ్రీమతి కొక్కా సూర్యకాంతమ్మగారికి 16-9-62 నుంచి నియమించబడినవి.

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

ఏజెంట్లు కావలెను

ఆఫీసుటైమ్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. మనోహరమైన డిజైన్లు అధిక లాభదాయకమైన కమీషనును. వివరములకు వ్రాయండి.

ELITE CALENDAR CO., P. B. 1927, MADRAS-1.

అద్భుతమైన మ్యూజిక్ ప్రదర్శనము
ప్రపంచ ప్రఖ్యాత మేజిషియన్
R S B K జాదుక సామ్రాట్
బిఎఆర్స్, దీన్ అండ్ మెజిషియన్స్,
—— పెయింటర్ మేరీస్ హాల్ ——
అర్మీనియన్ వీధి, మద్రాసు-1 నందు
21-9-62 నుండి 6 గంటలకు ప్రదర్శింపబడును
టికెట్లు: రు. 10, 5, 3, & 1-50
మేరీస్ హోటలువద్ద ఉ॥ 10 గం॥ నుండి టికెట్లు 21-9-62 న అమ్మబడును.

డాక్టర్ వృత్తి చేయండి!



విరామకాలంలో ఇంటిలో కోర్సులో ట్యూషన్ ద్వారా హోమియోపతి డిప్లమా గవర్నమెంటు రిజిస్టర్డ్ కాలేజద్వారా డిప్లమా పొందండి.

ప్రాస్పెక్టస్‌కు చిరునామా వెంటనే వ్రాయండి
INDIAN HOMOEOPATHIC COLLEGE (APM), JULLUNDUR CITY

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు శాఖ, నెల్లూరు

పనిపేరు: మెడికల్ కాలేజి బాయిస్ హాస్టలు విద్యుత్ కట్టుట — తిరుపతి-చిత్తూరు జిల్లా.

సూపరింటెండింగు ఇంజనీరువారి ఆఫీసులో తే॥ 11-10-62 న పైపనికి ఎల్. ఎస్. ఫారములో సీలు చేయబడ్డ 'ఏ' క్లాసు కంట్రాక్టర్ల వద్దనుండి తీసికొనబడును.

టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రూ. 10-20 వరకు పైపాలు.

టెండరు డాక్యుమెంటు కొనుటకు ఆఖరు తేది 1-10-1962.

టెండరుధరావతు రుసుము: రు. 12,500

మీర్ ఖషీరుద్దీన్ అహమ్మద్ ఖాన్,
సూపరింటెండింగు ఇంజనీరు, నెల్లూరు సర్కిల్, నెల్లూరు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు శాఖ, నెల్లూరు

పనిపేరు: మెడికల్ కాలేజి 7 ట్యూబులకు పాత్రికేడు పెద్దులు కట్టుట తిరుపతిలో—చిత్తూరుజిల్లా.

సూపరింటెండింగు ఇంజనీరువారి ఆఫీసులో తే॥ 12-10-62 న పైపనికి యల్. యస్ ఫారములో సీలు చేయబడ్డ 'ఏ' క్లాసు కంట్రాక్టర్ల నుండి తీసుకొనబడును.

టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రూ. 10-20

టెండరు డాక్యుమెంట్లు కొనుటకు ఆఖరు తేది 1-10-1962

టెండరు ధరావతు రుసుం 15,000

మీర్ ఖషీరుద్దీన్ అహమ్మద్ ఖాన్,
సూపరింటెండింగు ఇంజనీరు, నెల్లూరు సర్కిల్, నెల్లూరు.

దక్షిణ రైల్వే

గుంతకల్లు డివిజన్

తేదీ 6-9-62 ఆంధ్రపత్రిక పేజీ 2 నందు ప్రకటించిన టెండరు నోటీసు నెం. 71 కి, సవరణ విషయమై

పై టెండరునోటీసు విషయమై టెండరు ఫారము తగ్గాలను జారీచేయ ఆఖరు తేదీలను దిగువ తెలిపినవిధిగ మార్చడమైనది. "కె" కోములోని అయిటెము నెం. 1 లోని ఎర్నెస్టు మొత్తము సవరణ నుకూడ గుర్తింపకోరడమైనది.

1. టెండరు ఫారములు జారీచేయుటకు ఆఖరు తేదీ: 25-9-62 మ॥ 12 గం॥
2. డివిజనల్ పేమాస్టరు, దక్షిణ రైల్వే, గుంతకల్లు జారీవద్ద ధరావతు మొత్తము చెల్లించుటకు ఆఖరు తేదీ: 25-9-62 మ॥ 3 గం॥
3. టెండర్లు తీసుకొనుటకు ఆఖరు తేదీ: 26-9-62 సా॥ 4 గం॥
4. టెండర్లు తెరచు తేదీ 26-9-62 సా॥ 4-05 గం॥
5. "కె" కోములోని అయిటెము నెం 1 లోని ఎర్నెస్టు మొత్తము రు 3000/- అని పూర్వము ప్రకటించిన దానికి బదులుగ రు. 1000/- అని గమనించవలెను.

డివిజనల్ సూపరింటెండెంటు
(వర్క్స్ బ్రాంచి) గుంతకల్లు.

పల్లెపల్లెకు వ్యాయామ వినోద కేంద్రాలు

విద్యామంత్రిత్వశాఖ పూనిక: వివిధ జాతీయ క్రీడాసమాఖ్యలకు ఆదేశం

బొంబాయి, సెప్టెంబరు 19:

వ్యాయామ, క్రీడా, వినోదవ్యాపకంగాలు దేశంలో పల్లెపల్లెకు వ్యాపింపచేయాలని కేంద్ర విద్యాశాఖ సంకల్పించింది. ఇందుకు తొలిచర్యగా వివిధ జాతీయక్రీడా సమాఖ్యలు, తమ సంస్థలకార్యకలాపాలను విస్తృతంచేసి గ్రామగ్రామాన వాటి శాఖలను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం కోరింది.

ఆ శాఖ క్రీడామంత్రి నిశాన్సుల ప్రకారం, కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ఈ కార్యక్రమాన్ని సంకల్పించి, అన్ని జాతీయ క్రీడా సమాఖ్యలకు ఒక సర్క్యులర్ పంపింది. అందులో ప్రతి జాతీయ క్రీడాసంఘ్య ఒక్కొక్క కాష్ట్రీయ ఒక రాష్ట్రీయసంస్థను ఏర్పాటు చేయాలని (1) ప్రతి రాష్ట్ర క్రీడాసంస్థ ఒక్కొక్క జిల్లాకు ఒక క్రీడాసంస్థను ఏర్పాటు చేయాలని, జిల్లాసంస్థ ప్రతి తాలూకాలోనూ, తాలూకాసంస్థ ప్రతి గ్రామంలోనూ క్రీడాసంస్థలు, వినోద కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు.

ఇదివరలో ఇలాంటి సూచన చేశాం గాని, దాన్ని పాటించి అమలు జరప లేదని, ఇప్పుడైనా వెంటనే చర్య తీసుకోవాలని జాతీయ క్రీడాసమాఖ్యలను విద్యాశాఖ కోరింది.

వ్యాయామవిద్య, శిక్షణ పొందకార్యాలు కల్పించడానికి, కేంద్ర ప్రభుత్వం ఒక సమగ్రమైన పథకం తయారుచేసిందని, పైన చెప్పినట్టు క్రీడాసంస్థలు అంతటి వ్యాప్తి చెందగానే, ఆ పథకాన్ని అమలు జరపవచ్చని ఈ సర్క్యులర్‌లో విద్యాశాఖ పేర్కొంటింది.

ఐ. ఎఫ్. ఎ. షీల్డ్ ఫుట్‌బాల్ ఫైనల్

మోహన్‌బగన్ ప్రవేశం

కలకత్తా, సెప్టెంబరు 9. మోహన్ బగాన్, ఐ. ఎఫ్. రైల్వేజట్టు మధ్య 0-0 గోలుల లేదాలో ఓడించి, ఐ. ఎఫ్. ఎ. షీల్డ్ ఫుట్‌బాల్ ఫైనల్ పోటీలో ప్రవేశించింది.

మోహన్ బాగన్ ఇలా ఈ ఫైనల్‌లో ప్రవేశించడం వరసగా 16 వ సారిగా జరుగుతూనే ఉంది. ఈ జట్టులోని వెంకటేష్, పురకాయస్థ్ రెండేసి గోలు సాధించారు.

సెప్టెంబరు 22 న మోహన్ బగన్‌కు, హైదరాబాదు జట్టుకు ఫైనల్ పోటీ జరుగుతుంది.

బాడ్మింటన్ క్వార్టర్ ఫైనల్స్

బాంకాక్, సెప్టెంబరు 19: భారత బాడ్మింటన్ చాంపియన్ నందు జరిగిన, తాయ్ చాంపియన్‌షిప్ పోటీలలో మెన్స్ సింగిల్స్ క్వార్టర్ ఫైనల్‌లో పర్చారు. క్రీడాకారిణి తాయ్ అటగాడైన ఖంజర్‌ధియ్ చేతిలో ఓడిపోయాడు.

స్పిరిట్ త్రాగి 18 మంది మృతి

బెంగుళూరు, సెప్టెంబరు 20: కోలారు బంగారుగనులప్రాంతంలో మైథలేపెడ్ స్పిరిట్ త్రాగినందున 18 మంది చనిపోయారు. ఇద్దరు ఆసుపత్రిలో చేరారు.

మద్యనిషేధ నిబంధనలు వారి దాడులు పెరిగినందున ఈ ప్రాంతంలో నాటుసారా దొరకడం లేదు. మద్యానికి అలవాటుపడిన వీరందరూ, చివరకు తెగించి మైథలేపెడ్ స్పిరిట్ త్రాగారని తెలుస్తున్నది. దీనిని విక్రయించే నలుగురు డీలర్ల వద్దవున్న వరుకు సంతటినీ స్వాధీనం చేసుకున్నారు. నమూనాలను పరీక్షకు పంపారు. శేషం రికార్డు చేశారు. (స్వ.వి)

పాముకాటువల్ల కాకినాడ విద్యార్థి మృతి

కాకినాడ, సెప్టెంబరు 20: స్థానిక ఇంజనీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం విద్యార్థి శ్రీ అక్కలదురా ప్రసాదరావు (వయస్సు 22) విషాదకరమైన పరిస్థితులలో మరణించాడు. 18 వ తేదీ రాత్రి ఆయనను తాచుపాము కరిచిందని వెంటనే జనరల్ ఆసుపత్రిలో చేర్చారని అక్కడ ఆయనకు స్పృహ తప్పిందని ఎంతగా వైద్యసహాయం చేసినా లాభంలేక పోయిందని తెలుస్తున్నది. (స్వ.వి)

బెర్లిన్ సమస్య

టాస్ ప్రకటనపై అమెరికా, బ్రిటన్ల వైఖరి

వాషింగ్టన్, సెప్టెంబరు 18. బెర్లిన్ తూర్పువైపు ఏకపక్ష సమ్మతి మైత్రి మార్గాలను అమెరికా తీవ్రంగా ఖండిస్తోందని నేడు అమెరికా విదేశ వ్యవహారాలశాఖ ప్రతినిధి ఒకరు చెప్పడి చేశారు.

బెర్లిన్‌లోని మూడు పాశ్చాత్య రాజ్యాధికారులతో రష్యా తన సంబంధాలను పాడుచేసిందని 'టాస్' చేసిన ప్రకటన విషయమై ప్రస్తావిస్తూ వార్తా పత్రికా ప్రతినిధులకు చెప్పినప్పుడు పై విధంగా చెప్పారు. బెర్లిన్ ఇంక కాలపు రాజ్యాల అధికారంక్రింద లేదనిగూడా 'టాస్' ప్రకటించింది.

టాస్ ప్రకటనసూర్తి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ లండన్‌లోని బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు టాస్ ప్రకటన దేనికైనా మూలమైనదని తాను భావించటంలేదని అన్నారు. పాశ్చాత్యరాజ్యాలు బెర్లిన్‌లో తమ పూర్తి హక్కులను అనుభవించటం కొనసాగుతుందని అని తమ తమ విధులను పూర్తిగా నెరవేర్చగలవని రష్యాగూడా బెర్లిన్ పట్ల తమ విధులను నెరవేరుస్తుందని ఆశిస్తున్నామని ప్రతినిధి బెర్లిన్ సమస్యపై బ్రిటన్ వైఖరిని వివరించారు.

రైలుగేట్లవద్ద కాపలా

నగంఖర్చు భరించడానికి కేంద్రం సమ్మతి

కోయంబత్తూరు, సెప్టెంబరు 18 ప్రమాదం సమస్యలు కాపలాలేని రైలుగేట్ వద్ద కాపలా ఏర్పాటుచేయడానికి ఆయ్యేఖర్చులో సగం భరించడానికి సమ్మతిస్తూ, తరిమ్మగ్ కం 'మీరు భరించండి' అని కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రకటించిందని రైల్వేమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ చెప్పడి చేశారు.

వెంటనే ఇలా 1500 గేట్లు కాపలా ఏర్పాటు చేస్తున్నట్టు కూడా ఆయన చెప్పారు.

రాష్ట్రప్రభుత్వాలనుండి అభ్యర్థనలు కోవంకేంద్రం ఎదురుచూస్తోందన్నారు.

నార్లాపురంలో మిద్దెకప్పు కూలి ఒకరి మృతి

చెల్లూరి, సెప్టెంబర్ 18: కృష్ణా జిల్లా మైళ్ళ దూరంలోని నార్లాపురం గ్రామంలో మిద్దెకప్పు కూలి ఒకరు మరణించారు తీవ్రంగా గాయపడిన మరొకరిని వెంటనే కర్నూలు జనరల్ ఆస్పత్రికి తీసుకువెళ్ళారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7: మ॥ 1-30: సా॥ 7
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8. మ॥ 1-30: సా॥ 6. రా॥ 9]

శనివారం, సెప్టెంబరు 22

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 భక్తి రంజని (విజయవాడనుండి రిలే) 6-55 కార్యక్రమ వివరణ 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే) 7-30 విజయవాడవారి 8-15 హిం. వా. 8-30 బృందగానము

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12.30 కార్మికుల కార్యక్రమం 1 వ తే॥ తా॥ బి (విజయవాడనుండి రిలే) 1-30 రేడియో కళాశాల 2 వి వరకు 2-10 ఉ. వా. 2-20 విదేశ 3-30 బాలానందము పిల్లల కార్యక్రమ.

సా॥ 5 సా॥ వి॥ ప్రకటనలు 6.05 ప్రాం. వా. 6-15 వసంత్: ఉర్దూలో కార్యక్రమం 7-15 కలంకారి. స్వీయకవిత (ఉర్దూ) 7-25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7-30 ప్రసంగము (విజయవాడనుండి రిలే) 7-40 ప్రాదేశిక సుగంధసంగీత 8 ఆధునిక హిందీరంగ్ మంచ్ కీ పరంపరా: భారతేందు కాలీన్‌రంగ్ మంచ్ ప్రసంగం (హిందీ) 8-10 విరామ సంగీతం 8-15 ఆంగ్ల ప్రసంగం 8-30 రేడియో వార్తా చిత్రం 8-40 విరామ సంగీతము 8-45 వెస్టర్న్ కోర్ వారి వార్తా సమీక్ష 9-15 ఉ. వా. 9-30 అఖిలభారత సంగీతం (ఢిల్లీ నుండి రిలే) 11 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(60-12 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వరకు.

(49 02 మీటర్లు)

8-00 ఎ వరకు.

(42 02 మీటర్లు)

మ॥ 11-40 ఎ వరకు 12 10 పి. కుప్పస్వామి: వయోలిన్ 12-30 ఎ వరకు 2 వాతావరణ సూచన 8-30 ఎ వరకు.

(60 12 మీటర్లు)

సా॥ 6 ఎ వరకు 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ వరకు 8 ఆరియస్కుడి రామానుజ అయ్యంగార్ 8-15 ఎ వరకు 9-15 జాతీయ (విజయవాడనుండి రిలే) 9-30 ఎ వరకు 11 ప్రసార సమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 భక్తి రంజని 6 55 ప్రసార తరంగిణి 7-15 సంగీత శిక్షణ 7-30 ముత్తులక్ష్మి మహాదేవన్ 8-15 హిం. వా.

మ॥ 11-30 కాళ్ళ్రీగానము 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే) 12-10 వాద్య సంగీతం 2-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే) 1-00 పరిశోధనా స్త్రీల కార్యక్రమం 1-30 విశ్వవిద్యాలయాలకు (హైదరాబాద్ నుండి రిలే) 2-00 బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమం 3-00 వాతావరణ సూచన.

సా॥ 6-00 సా॥ వి॥ ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం రైతు బుర్రకథ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 మనమంతా ఒకటే: ప్రసంగం 7.40 ఫిల్మ్ సంగీతము 8-00 ముత్తులక్ష్మి మహాదేవన్ 8-30 ఢిల్లీ రిలే 8-40 విరామసంగీతం 8-45 హైదరాబాద్ వరకు 9-15 కళాప్రపూర్ణ జాతీయ 9-30 అఖిలభారత సంగీతం (ఢిల్లీ నుండి రిలే) 11-00 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది ప్పాడల్ గళి 7 వాద్య గోష్ఠి 7-10 చేటి కార్యక్రమ వివరణ (తమిళం) 7-15 శ. వా. 7-30 ఇళైవర్గం కె ఆర్. గణపతి: వీణవు 7-45 రేడియో కెయిదిమలర్ వార్తావాహిని (తమిళం) 8 మధురగీతం.

మ॥ 1 కదంబం 1-30 గానమంజరి 1-40 హిం వా. 1-50 గీతమంజరి 2 శ. వా. 2-10 వయోలిన్ యుగళం: నిలయ విద్వాంసులు 2-30 వి. ఎస్ మణి 3 వాతావరణ సూచన.

సా॥ 5-30 కె. శంకరి అయ్యాలర్ 6-05 ప్రాంతీయ కెయిదిగళ్ 6-15 గ్రామస్థులకు (తిరుచ్చినుండి రిలే) 7-15 శ. వా. 7-30 జయశారంగ కె. చంద్ర 8 కార్తిక్కుడి రాజేశ్వరి: వీణ 8-30 (ఢిల్లీ నుండి రిలే) 8 40 వాద్యసంగీతం 8-45 వాద్యగోష్ఠి 9 టి. ఎస్ త్యాగరాజన్ 9 15 మధురగీతం 9-30 అఖిలభారత సంగీతం (ఢిల్లీ నుండి రిలే) 11 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

(211.8, 60.98 మీటర్లు)

ఉ॥ 6-45 సుదాస్ ఎంగీతం 7-15 సుప్రభాతం 1-30 ఎ వరకు 7-45 ఎ వరకు

(211.8, 49 60 మీటర్లు)

మ॥ 1-00 ఎ వరకు 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 మత్తుతువియల్ పిల్లల కార్యక్రమం.

(211 8, 60 98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 సా॥ వి॥ ప్రకటనలు (ఆంగ్లం) 6 05 ఎ వరకు 6-15 కార్యక్రమ వివరణ (తమిళము) 6-20 పి. విశ్వనాథరావు వీణవు 7-15 సంగీతమాల 7 30 ఒలియుం ఇదు లమ్ జాతీయ 8-00 ఎ వరకు 8-30 ఎమ్ బాలమురళీకృష్ణ 9-25 వాద్య సంగీతము 9-30 పాశ్చాత్యసంగీతం 11-00 ప్రసార సమాప్తి.

అభివృద్ధిచెందే దేశాలకు ఆర్థికసహాయం తీరు

ఉమ్మడిగా జరగాలని, విడివిడి ఒప్పందాలు తగవని ప్రపంచబ్యాంక్ అధ్యక్షుని విమర్శ

వాషింగ్టన్, సెప్టెంబరు 18. అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నిధుల ఆవశ్యకతనుగురించి పరిశీలించి, నీలయితే మరి ఏడాది ఆఖరులోగానే నివేదిక పంపవలసిందిగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లను అడిగినట్లు ప్రపంచబ్యాంకు వారికి సమాచారం పేడ్రోక తీర్మానం అమోదించింది.

ఈ సంస్థకు 1963 మధ్యకాలికి నిధులు పరుగుకలవి యిన పక్షంలో, అప్పుడు తీవ్రమైన చిక్కు పరిస్థితి నిర్మడగలదని డైరెక్టర్లు తమ నివేదికలో పేర్కొన్నారు. సంస్థకు ప్రస్తుతం స్వేచ్ఛగా వాడుకు వేలిలుగల కరెన్సీలలో 76 కోట్ల డాలర్ల విలువకు నిధులున్నవి. కాబట్టి 1963 మధ్యలో వాడుకోవచ్చు. ఇదే జరిగితే, 1963 జూన్ 30 తో అంతమయ్యే ఆర్థిక సంవత్సరానికి ఇవ్వాల్సిన బుణాలు 50 కోట్ల డాలర్ల విలువకు వుంటాయి.

బడుగుదేశాల పౌరులగుల అభివృద్ధికి పారిశ్రామిక దేశాలు ఇతోధికంగా సహాయము చేయాలని పలువురు నేడు విజ్ఞప్తులు చేశారు. ప్రధానంగా ఇలా ప్రసంగించినవారు త్రి యూజినస్ బ్లాక్ కనీసంగా విడివిడి సప్పందాలకంటె సమిష్టి ఏర్పాట్లు చేసుకోవడం మంచిదని ఆ శ్రీ బ్లాక్ సూచించారు అభివృద్ధి సంస్థ నిధులు పెందడానికి మార్గాల పరిశీలనే అలోచించాల్సిందిగా ఆ శ్రీ బ్లాక్ మంత్రులను కోరారు. 1963 మధ్యలో సంస్థ నిధులు ఖాళీకాగలవని చెప్పారు.

వైస్ ప్రెసిడెంట్ ఆర్థికమంత్రి శ్రీ అబ్బుల్ కాదిరీ ప్రసంగిస్తూ ప్రపంచ బ్యాంకు రిజర్వునిధులు 70 కోట్ల డాలర్ల లోపుకొంతి అంతర్జాతీయ అభివృద్ధి సంస్థకు బదిలాయించాలని సూచించారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు విదేశీద్రవ్యం చాలా కొరతగా వుంటోందని, విదేశ బుణాలు పెరగడం మరింత భారీగా పరిణమిస్తున్నదని తెలిపారు. విదేశద్రవ్యం సంపాదించేటికి పెరగడంలేదని, దీనివలనలంగా పెట్టుబడులకు పన్నులు తొలగిస్తున్నారని అన్నారు.

ఈ చిన్న దేశాల పారిశ్రామిక పరుపులకు గాక, పారిశ్రామిక పరుపులకు కూడా విస్తృతమయిన మార్కెట్లు లభించాలన్నారు.

బ్యాంకు అధ్యక్షుడు శ్రీ బ్లాక్ ఇలా ప్రసంగించారు:

"ఉమ్మడి ఏర్పాట్లు చేసుకోవడంలో రాజకీయప్రభావాలు ఎక్కువ పనుతున్నాయన్న విమర్శ వినవస్తున్నది. ఈ ప్రభావాలే పనిచేస్తే పెట్టుబడుల తప్పుడారి పట్టి అవసరమయిన దిగుమతులకు దారితీస్తుంది. ఈ అభివృద్ధి చెందే దేశాలాయకులు విదేశీయుల ఆటలకు అంతే లేకగా లొంగేవారు కారు కనుక రాజకీయ ప్రయోజనాల పాధనకు ఇది సరియైన మార్గం కాదు.

"అభివృద్ధి సంస్థకు 1963 మధ్యలో నిధులు సమకూరాలి లేదా చిక్కురాగలదు అప్పటికి సంస్థ నిధులు హరించిపోతాయి. ఇక అప్పటిలోపే కిక్కిరుసుడు. కనుక ఇదివ పనా పేశమవుతున్న ఆర్థిక మంత్రులు, అధికారులు, వెంటనే తీసుకూర్చాలి పరిశీలన ఇది అత్యవసరం చేసే విషయం కాదు. ఏదో ఒకటి చేయకపోతే ఈ సంస్థ కార్యకలాపాలు అప్పటికే బందీ కావడం తథ్యం. పారిశ్రామిక దేశాలు ముందుకు రావాలి తామిచ్చే విదేశీ సహాయాన్ని దీనిద్వారా అందిచేయాలి. వారిలో చాలామంది ఈవారు ఈ సంస్థకు మరింత ఇవ్వగలవని తిలో వున్నారు."

"నామకరణ దేశాలు చాలా చిక్కు పరిస్థితి ఎదుర్కొంటున్నాయి దిగుమతులకు అవి చాలా ఎక్కువ ఖర్చు పెట్టాల్సి వస్తోంది. వాటి పరుపులకు మార్కెటు చాలా తక్కువ ధర పలుకుతోంది. పారిశ్రామిక దేశాలు తమ వాణిజ్యం తమకు చాలా అనుకూలంగా సాగుతోందని గుర్తించాలి. పైగా ఈ పరుపుగల దేశాలు భవిష్యత్తులో తామ సంపాదించగల విదేశీ ద్రవ్యంలో చాలా పెద్ద మొత్తాలను ముందే తాకట్టు పెట్టేస్తున్నట్టుంన్నాయి."

"1963 లో జరిగే వారిక పరూ దేశాలకి ముందుగానే చేసిన పదవీ విరమణ చేస్తాను. వారితరువాత వచ్చేవారికి త్వరలోనే ఎన్నుకుంటారని భావిస్తాను."

ఈ ఎన్నిక వచ్చే ఏడాది జరుగుతు

రాష్ట్రంలో జిల్లాలపై చలనచిత్రాలు

ప్రభుత్వం ఆలోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు సెప్టెంబరు 20

రాష్ట్రంలోని వివిధజిల్లాలను గురించి చలనచిత్రాలు తయారు చేయించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించినట్టు తెలియవస్తున్నది.

ఇంతవరకు రాష్ట్ర సమాచారశాఖ తాయారు చలనచిత్ర బృందం పంచాయతీరాజ్య వ్యవహారాలను గూర్చి మాత్రమే చిత్రాలు తీస్తున్నది. ఇప్పుడు రాష్ట్రంలో 20 జిలాలను గురించి చిత్రాలు తీయించడానికి ఆలోచన జరుగుతున్నట్టు రాష్ట్ర సమాచార మంత్రి శ్రీ వి. వి. వరదసింగరావు వెల్లడి చేసినట్టు తెలుస్తున్నది.

ఈ ప్రయత్నంలో ముందు చరిత్ర ప్రసిద్ధమైన వరంగల్లుజిల్లాలో ప్రారంభించుచేస్తారు.

ఈ చిత్రాలను ప్రజల జీవితం ప్రతిబింబించేటట్టుచేస్తారు. అట్లాగే చారిత్రాత్మక ప్రదేశాలను, ప్రాజెక్టులను, అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలు పాల్గొంటూన్నిగూడా చూపిస్తారు.

హైదరాబాదులో వరదల బీభత్సం



విక్కడ్ పల్లి ఇళ్ళనేముంచి వేసినవరద ఏలదృశ్యం

అవసరమైతే క్యూబాపై ఆయుధ ప్రయోగం

అమెరికన్ సెనెట్ సంఘాల ఆమోదం

వాషింగ్టన్ సెప్టెంబర్ 19: పశ్చిమఖండంలో దురాక్రమణగాని తదితర అనుచిత కార్యకలాపాలుగాని జరుపకుండా క్యూబాను నిరోధించేందుకు అవసరమైతే ఆయుధ ప్రయోగం చేయటానికి అమెరికాకుగల కృతనిశ్చయాన్ని వెల్లడిచేసే ప్రతిపాదనను అమెరికా సెనెట్‌లోని విదేశీ సంబంధాల సంఘం సాయుధ సేవల సంఘం ఏకగ్రీవంగా ఆమోదించాయి

క్యూబా విదేశీ సహాయాన్ని అమెరికా భద్రతకు హానికరంగా వినియోగించకుండా క్యూబాను నిరోధించడానికి ఆయుధప్రయోగం చేయాలని ఈ ప్రతిపాదన కోరుతున్నది

ఈ ప్రతిపాదన కేవలం ఒక సూత్రం మాత్రమే అగ్యాతుడు శ్రీ కెనెడీ దీనికి కట్టుబడివుండాలని లేదు కేవలం రెండు ఎథలు దీనిని ఆమోదించి శ్రీ కెనెడీ: ఎదుర్కొంటగలరని భావిస్తున్నారు

శ్రీ టాడ్ ప్రకటన

వాషింగ్టన్ సెప్టెంబరు 19 ఒక్క హవానా ప్రావిన్స్‌లోనే రష్యా తదితర కమ్యూనిస్టు రాజ్యాలనుండి వచ్చిన 4000 మందికి పైగా పౌరులు సేవలను విడిచి చేసివుంటారని క్యూబాకు సుమారు 30 000 విదేశీ కమ్యూనిస్టు సేవలు రానున్నాయని క్యూబానుండి పారిపోయి వచ్చిన శ్రీ కాథోలిక్ టాడ్ నేడు ప్రకటించారు

అమెరికా భద్రతాసమస్యలకు సంబంధించిన ప్రయివేటుసంస్థ అమెరికా భద్రతా సంఘం వెలువర్చిన ప్రకటనలో ఈ సంగతి వెల్లడయ్యింది

శివాజీ విశ్వవిద్యాలయం

బొంబాయి సెప్టెంబరు 19: రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ కొల్లాపూరువద్ద శివాజీ విశ్వ విద్యాలయానికి నవంబరు 18 న ప్రారంభోత్సవం జరుపుతారు

కావలెను

"భారతి" మాసపత్రికకు

ఒక సబ్ ఎడిటర్

వెంటనే కావలెను

అనుభవ వివరములతో:

మేనేజర్,

ఆంధ్ర పత్రిక,

పోస్టు బాక్సు నెం 212, మద్రాసు 1

అడ్రసునకు వెంటనే వ్రాయగోరదమైనది

[స్త్రీలు దరఖాస్తులు పంపనవసరము లేదు]

★ అందానికి ★ ఆనందానికి ★ నాణ్యానికి

మోహన్ రేడియోలు

ఆంప్లిఫయర్లు

అద్వితీయం

మాన్యుఫాక్చరర్స్:

మోహన్ రేడియో అండ్ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ

ఇండస్ట్రియల్ ఎస్టేట్ పామర్రుకోట, తూర్పు గోదావరి జిల్లా

హెడ్ ఆఫీస్: హనూమన్ హౌస్, హనూమన్ స్ట్రీట్ బొంబాయి-1

ఆంధ్రదేశానికి సోల్ ఏజెంట్లు మెస్సర్స్ ట్రేడ్ ప్రమోటర్స్

పోస్టు బాక్సు నెం. 530, గాంధీ నగరం విజయవాడ-3

ఉక్కు కనీస ధర నిర్ణయించేది సబబే

ప్రభుత్వచర్యకు సుబ్రహ్మణ్యం సమర్థన

న్యూఢిల్లీ సెప్టెంబరు 19

1960 ఏప్రిల్ 1 వ తేదీ నుంచి 1962 మార్చి 31 వ తేదీ వరకు ఉక్కు కనీస ధరను మరో రు 38 లకు పెంచాలని టారిఫ్ కమిషన్ చేసిన సూచనను తిరస్కరిస్తూ ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ఉక్కు భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు గట్టిగా సమర్థించారు.

ఈ సందర్భంలో ప్రభుత్వ నిర్ణయంపై పత్రికల లో సూ, ఇతరత్రాకూడ వచ్చిన విమర్శలు యథార్థ పరిస్థితులకు అనుగుణంగా లేవని మంత్రి పత్రికా విలేకరుల గోష్ఠిలో తెలియజేశారు

"అన్ని విషయాలు జాగ్రత్తగా పరిశీలించిన తరువాతనే ప్రభుత్వం ఉక్కు కనీసధరను రు 10-50 లకు పెంచదని కూడా వివరించారు

ఉక్కు కనీసధరను నిర్ణయించటంలో వ్యాపార రంగానికి అన్యాయంగా వ్యవహరించినట్టు కనిపించిన టారిఫ్ కమిషన్‌పై ప్రభుత్వం ఎందుకు ఆధారపడలేదని అడిగినప్పుడు శ్రీ సుబ్రహ్మణ్యం ఆ విషయం "పరిశీలించవలసి ఉన్నదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. దీని అర్థమేమో వివరించడానికి ఆయన నిరాకరించారు."

"అన్ని విషయాలు పరిశీలించిన మీదటే ప్రభుత్వం ఉక్కు కనీస ధర పరుగు హెచ్చింపును నిర్ణయించింది అంటే "జిస్కో", "ఇస్కో" కంపెనీల "వర్క్స్ కాస్ట్" కు కూడా పరిశీలించిన మీదట ఈ రెండు కంపెనీలకు టారిఫ్ కమిషన్ నిర్ణయించిన "వర్క్స్ కాస్ట్"ను, పెట్టుబడిపై ప్రతిఫలాన్ని ప్రభుత్వం ఆమోదించింది ప్రతిఫలం, మొత్తం పెట్టుబడిలో మూడికి రు పంతులని అందజేయటం జరిగింది డిప్రిసియేషన్ క్రింద మరో 5% అనుమతించటం జరిగింది." అని సుబ్రహ్మణ్యం చెప్పారు

పై రెండు కంపెనీలకు రు 10 కోట్లు కొత్తవి ఋణాలు ఇవ్వటం జరిగిందనీ అవి పెట్టుబడిలో చేరినా వీటికి ప్రతిఫలం చెల్లించవలసినదేనని ప్రభుత్వం నిర్ణయించిందనీ మంత్రి వివరించారు

"కొత్త ఋణాలక్రింద రెండుకంపెనీలు 1962 మార్చి 1 వ తేదీ నుంచి 5% వడ్డీ చెల్లించవలసి ఉన్నాయి అయితప్పటికీ అవి వడ్డీ చెల్లించనూ లేదు; అసలులో ఎంతో కొంత చెల్లించనూ లేదు ఈ విషయమై ఇక మీదట కంపెనీలతో సమాలోచనలు జరగనున్నవి ఋణాలు తీర్చడానికి 1963 ఏప్రిల్ తరువాత మళ్ళీ పెట్టుబడి పేరిటా కంపెనీలతో కుదుర్చుకున్న ఒప్పందంలో నిర్దేశించటం జరిగింది" అని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు

పదికోట్ల రూపాయల ఋణంపైన ప్రతిఫలం చెల్లించవలసిందే ఎవ్వరూ బాధపడవలసిన పరంలేదని మంత్రి అన్నారు

ఉక్కు కంపెనీలు ప్రభుత్వంవద్ద పుచ్చుకున్న అప్పులు తీర్చివేయగలిగేందుకు, ఇటీవల ప్రకటించిన ఉక్కు కనీస ధరను మరో రు 8 పెంచాలని టారిఫ్ కమిషన్ చేసిన సూచనను ప్రభుత్వం పరిశీలించగల అవకాశంలేదని శ్రీ సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు

"తిక్కుడ ఉక్కుకే పెట్టుబడితో పాటు ఋణసహాయం పొందటంవల్ల కలిగే దు పాయాలన్నిటినీ ఈ రెండు కంపెనీలు అనుభవిస్తున్నాయి ఇండెంట్లతో పాటు ఉన్న 25% బయాబాడబ్బులవల్ల పెద్ద పెద్ద మొత్తాలు వడీ లేకుండా కంపెనీలకు లభిస్తున్నాయి కొన్ని సందర్భాలలో కాకగానే కొన్ని సందర్భాలలో బాధాపూర్వకంగా తరువాతకూడా ఇండెంట్లకు సరుకు సరఫరా చేయటం లేదు" అని శ్రీ సుబ్రహ్మణ్యం తెల్పారు.

ప్రభుత్వ రంగంలోని కర్మాగారాలతో పోల్చితూనే వ్యాపార రంగంలోని ఉక్కు కర్మాగారాలు కూడా పనిచేస్తున్నాయి అని అడుగగా కొన్ని సందర్భాలలో ప్రభుత్వరంగంలోని కర్మాగారాలే బాగా పనిచేస్తున్నట్లు తెలియవచ్చిందన్నారు

ప్రభుత్వ ప్రకటన మున్నాడు వెలువడుతుండగా ఉక్కు కనీసధర మరో రు 80 లు పెరుగుతుందని పెద్ద పెద్ద పత్రికలు చెప్పినతో వ్యాన్ని గూర్చి అడుగగా, "ఎట్టా వ్యాపారుల" కోసం ఆ పత్రికలు అలా వ్రాసి ఉండవచ్చునని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు



హిమయత్ నగర్ లో వరద ప్రవాహం

రాజధానిలో త్వరలో కొన్ని కేంద్ర విద్యా సంస్థల స్థాపన

ప్రాంతీయ ఉన్నత సాంకేతిక విద్యా సంస్థను గూడా నెలకొల్పే అవకాశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 19

కేంద్రంచేత స్థాపింపబడే కొన్ని ఉన్నతవిద్యాసంస్థలు సాంకేతిక విద్యాసంస్థలు ఆంధ్ర రాజధానిలో నెలకొల్ప, బడవచ్చునని తెలియవస్తున్నది

నేడు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ హ్యుమానిటీస్‌లో ఉన్నత విద్యలకోసం కేంద్రం నెలకొల్పనున్న జాతీయవ్యవస్థ హైదరాబాదులో స్థాపింపబడవచ్చునని తెలియజేశారు

దీని నిర్మాణానికి 20 లక్షల రూపాయలు అవుతుంది ఈ ఖర్చు పంచాకేంద్రమే భరిస్తుంది

ఈ సందర్భంలో కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాన్ని ఈ వ్యవస్థలో పనిచేసే ప్రొఫెసర్లకు, చదువుకోసం వచ్చే విద్యార్థులకు విశేష సౌకర్యాలను కల్పించవలసిందిగా కోరివుంది ఇందుకుగాను 25 మంది ప్రొఫెసర్లు 250 మంది విద్యార్థులు వుండగలరని తెలుస్తున్నది

ఇట్లాగే సెంట్రల్, యోగ శిక్షణవ్యవస్థకోసంగూడా కేంద్రం ఆంధ్రరాజధానిలో నెలకొల్పుతున్నది అక్టోబరు 2 వ తేదీకి కేంద్ర విద్యామంత్రి డా॥ శ్రీ మౌలి ప్రారంభోత్సవం చేస్తారు ప్రస్తుతం ఈ వ్యవస్థ సెంట్రల్ యోగ పాఠశాలలో వుంటుంది తర్వాత దీనికి ఒక స్వంతభవనం ఏర్పాటు చేసి అందులోకి మారుస్తారు ఈ భవనం 5 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మింపబడుతుంది

వృత్తి విద్యలలో శిక్షణను ఇచ్చే అధ్యాపకులను తయారు చేసేందుకు వేరే ఇంకో వ్యవస్థ 1964-65 లో ఇక్కడ నెలకొల్పబడుతుంది

ఉన్నత సాంకేతిక ప్రాంతీయ సంస్థను గూడా ఒకదాన్ని ఇక్కడ కేంద్రం, మద్రాసు, కాన్పూర్ ఖరగ్‌పూర్, బొంబాయిలోలాగా నెలకొల్పవచ్చు ఢిల్లీలో త్వరలోనే ఇట్టి ఒక వ్యవస్థను నెలకొల్పబోతున్నారు హైదరాబాదులో గూడా అట్లా నెలకొల్పే పక్షంలో, అది ఆరోది అవుతుంది

రాష్ట్రప్రభుత్వం ఈ విషయమై కేంద్రానికి ఒక అభ్యర్థనను పంపుతూనే వుంది. కేంద్ర ప్రభుత్వం ఇట్టి వ్యవస్థలలో ఒకదాన్ని ఢిల్లీలోగాని, ఇంకో దాన్ని దక్షిణ రాష్ట్రాలలో ఏదో ఒక రాష్ట్రంలోను నెలకొల్ప దలచుకుంది దీనిని సైంటిఫిక్ యోగ సహకారంతో అక్కడ నెలకొల్పబోతున్నారు

వచ్చే ఏడాది రాయలసీమలో స్త్రీల పాలిటెక్నిక్ ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు సెప్టెంబరు 19

వచ్చే సంవత్సరంలో రాయలసీమలో స్త్రీలకుగాను పాలిటెక్నిక్‌ను ప్రారంభం చేస్తారు

ఇప్పుడు రాష్ట్రంలో హైదరాబాదులో ఒకటి కాకినాడలో ఒకటి మొత్తం రెండు పాలిటెక్నిక్‌లు స్త్రీలకోసం నడుపబడుతున్నాయి ఇవి ఒకటి తెలంగాణాకు ఒకటి కోస్తాప్రాంతానికి ఉపయోగకరంగా వుంటున్నాయి

ఇప్పుడు రాయలసీమకుకూడా ఒక పాలిటెక్నిక్‌ను నెలకొల్పాలని ప్రభుత్వం నిశ్చయించుకుంది



పల్లపు ఉపరితలపు తూము మీద గ్రామప్రజల్ల పక్కది

పిల్లల కడుపునొప్పులు త్వరలో నివారించును

గైపానిల్ (గైప్ మిక్చర్)

'టువనార్' వారి ప్రోడక్ట్

మార్టిన్ అండ్ హారిస్ (ప్రైవేట్) లిమిటెడ్,

మర్కెంటైల్ బిల్డింగ్స్ లార్ బజారు, కలకత్తా-1

బ్రాంచీలు:

అహ్మదాబాదు బెంగళూరు, బొంబాయి, కంబీమర్ ఎర్నాకులం కటక్ గౌహతి జలంధర్ కైపాల్ అమ్ము కాన్పూరు, మద్రాసు న్యూ ఢిల్లీ పాట్నా విజయవాడ

G/P/3

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇపుడు మీకు దానికిగల 1000 స్థాపనముల ద్వారా సేవ చేస్తోంది

STATE BANK OF INDIA 1955

దేశ సేవలో భారతదేశమంతటయు వ్యాపించియున్న చాల పెద్ద బ్యాంకు.

ఇంకా ఈ బ్యాంకు దానియొక్క ఎనిమిది సహకారి బ్యాంకులైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనీర్, హైదరాబాదు, ఇండోర్, జైపూర్, మైసూర్, పాటియాలా, సౌరాష్ట్ర మరియు ట్రావన్కూర్ బ్యాంకుల 500 పైగా స్థాపనముల ద్వారాను సేవ చేస్తోంది.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్థానిక హెడ్ స్థాపనములు

బొంబాయి - కల్కత్తా - మద్రాసు - న్యూ ఢిల్లీ

TEL SISTA S-SB-66-A

గంటల పంచాంగం

శ్రీ శుభకృత్తు సం॥ భాద్రపద బ॥ అష్టమి
1962 సం॥ సెప్టెంబరు 21 శుక్రవారం
శు॥ అష్టమి వ 12 58॥ అర్రి పూర్తి, వర్జ్యం వ 2 36 ల 4-15 శు
బ॥ నవమి సెప్టెంబరు 22 శనివారం
శు॥ నవమి వ 1 18 — అర్రి ఉ 6-42, పట్టి॥ సా 7-25 ల 9-7 శు

ఆంధ్రపత్రిక

ఒకరోజుమీ దుమారంలిపిన
పరకర తుప్రియము తన మనంబున కను దా
కొంటుంకు పని పేయుటకిని
పరకాతుబము పరమధర్మపథముం శెల్లన్
(మహాభారతము)

శ్రీ శుభకృత్తు సం॥ భాద్రపద బ॥ అష్టమి
శుక్రవారం

ప్రధానుల ప్రకటన

సమష్టి విపణిలో బ్రిటన్ ప్రవేశంపై కామన్ వెల్తు ప్రధానుల చర్చలు ముగిశాయి, వారు సమష్టి ప్రకటనకూడా చేశారు. అయితే ఈ ప్రకటన వల్ల ఇందుకు సంబంధించిన విషయాలు అట్టే ఏమీ తేలడం లేదు. బ్రిటన్ ఈ సందర్భంలో కామన్ వెల్తు రాజ్యాల ఒత్తిడికి లొంగి ఏవో కొన్ని రాహితులు వారికి వాగ్దానం చేసిందని భావిస్తున్నారుగాని, అవి ఏమిటో ఇంకా బయట పడలేదు, అవి ఈ ప్రకటనలో లేవు. కాని బ్రిటన్ ఒక్క వాగ్దానం మాత్రం చేసినట్లు ఇందువల్ల స్పష్టంగా తెలుస్తున్నది. అది ఏమిటంటే బ్రస్సెల్సులో మంతనాలు ఇంకా పూర్తి కాలేదు; ఈ సారి జరిగే మంతనాలలో కామన్ వెల్తుకు కూడా లాభసాటిగా వుండే ఏర్పాట్లు కుదుర్చుకొనాలనికి బ్రిటన్ ప్రయత్నం చేస్తుంది అ తర్వాత అంటే ఏర్పాట్లు అన్నీ కుదిరినతర్వాత, తిరిగి కామన్ వెల్తు ప్రతినిధులతో చర్చిస్తుంది

ఇంతకన్నా ఈ ప్రకటనలో కొత్త విషయం ఏమీలేదు పైగా ఇచ్చిన హామీలు ఏమో అస్పష్టంగా వున్నాయి. అందువల్ల ఈ సభ జరిగినందువల్ల పూర్వంకన్నా కొత్తగా సాధించింది ఏమీలేదు.

బ్రిటన్‌కు ఈ సమష్టి విపణిలో చేరే స్వాతంత్ర్యం ఎప్పుడూ వుండనే వుంది అయితే ఇంతకాలంగా సన్నిహితంగా వున్న కామన్ వెల్తు రాజ్యాలకు దెబ్బ తగిలేవిధంగా బ్రిటన్ అందులో చేరుతుందా అన్నదే ఇక్కడ ప్రశ్న అట్లా చేరేవత్తులో కామన్ వెల్తు అన్నదే రూపుమాసిపోతుంది 1957 లో సమష్టివిపణి అనేది ఏర్పడ్డప్పుడు బ్రిటన్ అందులో చేరకపోవడానికి పేరే స్వతంత్ర వ్యాపారమండలాన్ని నెలకొల్పడానికి, ఈ సమష్టి విపణి కామన్ వెల్తుకు అంటి బ్రిటన్‌ను విడదీయాలని చూడడం ఒక ప్రధాన కారణం అని గ్రహిస్తే, ఈ సమస్య అప్పుడు ఎంత జటిలమైనదో ఇప్పుడూ అంతే జటిలమైనదని వ్యక్తం అవుతుంది ఇప్పుడు ఈ సభవల్ల ఆ జటిలత్వ తీవ్రత తగ్గలేదు

ఇంతకీ ఇక్కడ అసలు సమస్య ఇది మొన్న ఆగస్టులో సమష్టివిపణి రాజ్యాలతో కూర్చుని బ్రిటన్ కొన్ని ఏర్పాట్లు చేసుకుంది ఆ ఏర్పాట్లు బ్రిటన్ వరకు ఎట్లా వున్నా కామన్ వెల్తులో ఏ ఒక్క రాజ్యానికీ సంతృప్తి కల్గించలేదు. ఇప్పుడు, ఆ చేసుకున్న ఏర్పాట్లకు బ్రిటన్ ఏమన్నా తిరగతోడి నూతన పరిష్కారాన్ని సాధించగల్గుతుందా అన్నదే అసలు సమస్య దీని తేల్చగల్గితే సమష్టి విపణ ఏర్పడ్డందువల్ల అందులో బ్రిటన్ చేరుతున్నందువల్ల లాభం ఏమన్నా వుంటుంది, లేకపోతే లేదు

ఇంతవరకు కుదుర్చుకున్న ఏర్పాట్లు తక్కిన కామన్ వెల్తు రాజ్యాల విషయంలో ఎట్లావున్నా భారత దేశం, పాకిస్తాన్, సింహళాలకు మాత్రం ఎంతమాత్రం అనుకూలంగాలేవు. ఈ ఏర్పాట్ల సమష్టి విపణి దేశాలకు ఈ దేశాల ఎగుమతులను దెబ్బతీసేవిగానే గాక బ్రిటన్‌కు ఈ దేశాలకు సంప్రదాయికంగా వున్న వ్యాపారాన్ని కూడ దెబ్బతీసేవిగా వున్నాయి. ఈ విషయాన్నే యూరప్‌లో భారత ఆర్థిక వ్యవహారాల కమిషనర్ శ్రీ కే బి లాల్ ఈ మధ్య ఇట్లా పేర్కొన్నారు "బ్రిటన్, సమష్టి విపణి ప్రతినిధుల కూర్చుని భారత దేశం, పాకిస్తాన్, సింహళ దేశాల విషయమై నిర్ణయం చేసిన ప్రతిపాదనలు ఈ దేశాలకు మేలు చేసేవిగాలేవు. ముఖ్యంగా భారత దేశం విన్నవించుకొన్న విషయాలను ఈ రాజ్యాలు గమనించనేలేదు" ఈ దేశాలతో వర్తకం జరపడంకోసం సమష్టి విపణిదేశాలు కొన్ని ప్రతిపాదనలు చేసినా, వాటికి ఎన్నో షరతులను ఒప్పందాలను విధించారు వాటిలో ముఖ్యమైనది ఈ దేశాలు బ్రిటన్‌తో చేస్తున్న వ్యాపారం ముందుకూడ ఇప్పటి అంతే వుండవలిగాని ఎంతమాత్రం పెరగకూడదు అన్నది

అంతేగాక భారత పాకిస్తాన్‌ల నుంచి బ్రిటన్ దిగుమతి చేసుకునే నూలునరుకుల విషయంలో కూడా సమష్టి విపణిరాజ్యాల పనికిమాలిన షరతులను విధించాయి. అందువల్ల ఈ దేశాలు ఆ దేశాలతో వేరువేరు ఒప్పందాలు చేసుకున్నా లాభం లేని పరిస్థితి ఏర్పడింది.

ఈ పరిస్థితినుంచి బ్రిటన్ ఎట్లా బయటపడి కామన్ వెల్తు ఐకమత్యానికి భంగం రాకుండా మసుకుంటుందన్న దే ఇక్కడ విచారణీయాంశం బ్రిటన్‌లో పెద్దలేమి ఇంకా కామన్ వెల్తు పెద్దలేమి ఈ ఐకమత్యానికి భంగం కలిగే పద్ధతిలో బ్రిటన్ సమష్టివిపణిలో చేరడమే అనవసరం అంటున్నారు ఈ విషయాన్ని సమష్టి విపణి రాజ్యాలు కూడ గుర్తించి అందులో బ్రిటన్ ప్రవేశాన్ని సుగమంచేయగలవని ఆశించవచ్చు

ఈ సభలో ఒక ముఖ్యమైన అంశాన్ని గమనించవలసివుంది ఈ విపణి ఏర్పాట్ల వల్ల తమకు కలిగే ప్రమాదాన్ని భారతదేశం, సింహళం, పాకిస్తాన్‌లు గుర్తించి తమ యోగక్షేమాలకోసం ఏక కంఠంతో ప్రతిఘటన సాగించాయి ఈ రాజ్యాలమధ్య ఇటి సయోధ్య ముందుకూడా ఇట్లాగే కొనసాగి అది ఇతర రంగాలకు కూడా వ్యాపిస్తే కామన్ వెల్తు సభవల్ల ఒనగూడిన ఒక్క సత్ఫలితం చాలాదూరం పోగల అవకాశం లభిస్తుంది.

పారిస్, సెప్టెంబరు 19, భారత ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ గురువారం పారిస్ నుంచి ఇక్కడికి వస్తున్నారు ఇక్కడ మూడురోజులపాటు ఉంటారు సమిష్టివిపణి, నిరాయుధీకరణ, అణు పరీక్షలు తర్వాతారు.

జిల్లాకాంగ్రెసు స్థాయిలో స్వతంత్ర ఉపసంఘాలు

సంస్థను పటిష్టం చేసేందుకు ఏర్పాటు చేయాలని శ్రీ లాల్ బహదూర్ సలహా

ఎన్నికలు వాయిదా వేయవద్దని హెచ్చరిక

త్రివేంద్రంలో రెండు రోజుల సభలు సమాప్తి

త్రివేండ్రం, సెప్టెంబరు 19

కాంగ్రెసు వ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రతి జిల్లాకాంగ్రెస్ సంఘం ఫిర్యాదులు ప్రచారము పబ్లిసిటీ ప్రజాశిక్ష - అభివృద్ధి కార్యక్రమాల వ్యవహారాలను చూచేందుకు ఉపసంఘాలను నియమించాలి అన్ని విషయాలను అప్రమత్తతతో పరిశీలిస్తుండేందుకు ఒక సంఘము (విజిలెన్స్ కమిటీ)ను మధ్యవర్తిత్వ సంఘమును విద్యా శిక్షణ సంఘాన్ని కూడా జిల్లాకాంగ్రెస్ సంఘాలు నియమించాలి అని దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడిక్కడ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులమహానగరాలలోనూ చించారు శాస్త్రి ఉపన్యాసం సంతరం రెండు రోజులుగా జరుగుతున్న పై మహాసభలు నేడు ముగిసింది

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి సంజీవయ్య అగ్యాక్షతన జరిగిన ఈ మహాసభలు కాంగ్రెసు అభ్యర్థులను ఎంచుకునే పద్ధతి, దేశంలో ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన ధోరణులు, కాంగ్రెసు సంస్థలో కొంగ సభ్యత్వము ముఖ్యాంశాలను తీర్మానాలను తొలగించడము కాంగ్రెసు వ్యవస్థాపకాగానికి పరిపాలనా విధానానికి మధ్య సమన్వయము కుదుర్చడము మొదలైన విషయాలగూర్చి మహాసభ చర్చించింది

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షు కార్యదర్శుల మహాసభ చర్చల ఫలితాలు పరిశీలార్థము కాంగ్రెసు కార్యవర్గం త్వరలో సమావేశం కానుంది

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి కాంగ్రెసు సంస్థను పటిష్టం చేయవలసిన ఆవశ్యకతను నొక్కి వక్కాణించారు, జిల్లాకాంగ్రెసు సంఘాలచే నియమించబడే ఉపసంఘాలు తమగ్రామాలలో వ్యవహారాలను స్వతంత్రంగా నిర్వహించాలన్నారు. ఆయన యింకా యిలా అన్నారు:

కాంగ్రెసు వ్యవస్థకు సంబంధించిన ఎన్నికలను వాయిదా వేయాలని కొందరు ప్రదేశ్ కాంగ్రెస్ ప్రతినిధులు సూచించారు ఎన్నికలను వాయిదా వేయడం అన్నది ఏ విధంగాను ప్రయోజనమందదు ఎందుకంటే కొత్త గానాధ్యులను చేర్చుకోవడంతో మళ్ళీ దొంగసభ్యత్వం సమస్య ఎదురవుతుంది

కాంగ్రెసులో సభ్యులను చేర్చుకునేటప్పుడు చాలా జాగ్రత్తగావుండాలి కాంగ్రెసులక్ష్యాన్ని ఉద్దేశ్యాలను అంగీకరించిన వారినే చేర్చుకోవాలి సంఘంలో పనికిబడిన, దుర్బలులైనవారికి సహాయం చేసే లక్ష్యంతో పరిశోధన సాంఘిక వ్యవస్థను రూపొందించడమే కాంగ్రెసు ధ్యేయము

దేశంలో కాంగ్రెసు సంస్థను, కాంగ్రెసువాదులను ఎక్కువగా విమర్శిస్తుండటము దురదృష్టకరము కాంగ్రెసువాదులు తమ అసమర్థతను పొగొట్టుకొని మరుగుజ్జీయంగా పని చేసేందుకు ప్రయత్నించాయి. గత 14 ఏండ్లలో కాంగ్రెసు ప్రభుత్వాలు, కాంగ్రెసుసంస్థలు బాగా కృషిచేసి పెరిచ్చేందుకు చాలా సంతోషంగా వుంది దేశంలో భిన్నత్వాలుండినప్పటికి కాంగ్రెస్ దేశాన్ని ఏకంచేసింది.

కాంగ్రెసులో నిజమైన సభ్యులను చేర్చుకోవాలంటే దొంగ సభ్యత్వాన్ని తొలగించే మార్గాలను రూపొందించాలి సంస్థలో క్రమశిక్షణను ఎంతభాగా అమలుజరపాలో కూడా ప్రదేశ్ కాంగ్రెసు అగ్యక్షులు పరిశీలించాలి

కాంగ్రెసు నిబంధనావళికి సవరణలతో పాటు ముఖ్యమైన పనుల్ సన్నిహితి, సమన్వయము లాంటి యితర ముఖ్యవిషయాలను అఖిలభారత కాంగ్రెసు సంఘంవారు పరిశీలించాలి

కాంగ్రెసు వారుల తరచుగా బహిరంగసభలు జరుపుతుండాలి జిల్లా, తాలూకా, పంచాయితీలలో కాంగ్రెసు సమావేశాలు జరుపుతుండాలి కాంగ్రెసు లక్ష్యాలు, విధానాలు, కార్యక్రమాలను కాంగ్రెసు కార్యకర్తలకు బోధించే నిమిత్తము తాలూకా, పౌరసీమ ప్రధాన కేంద్రాలలో శిక్షణ శిబిరాలను కాంగ్రెసు సంఘాలు ఏర్పాటుచేయాలి

కార్యవర్గం నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు

ఇటీవలి పార్వతీయ ఎన్నికలలో ఓడిపోయిన నియోజకవర్గాలకు వచ్చే జనరల్ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులను ఎన్నుకోవడం 1968 జూన్ నాటికి పూర్తి కావాలన్న కాంగ్రెసు కార్యవర్గ నిర్ణయంపై నేటి మహాసభలో ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు కొందరు విభిన్న అభిప్రాయాలను వెల్లడించారు.

అభ్యర్థుల ఎన్నిక 1968 జూన్‌కు పూర్తి కావాలంటే, జనరల్ ఎన్నికలకు ఒక ఏడు ముందుగనే అభ్యర్థులను నిర్ణయించడమన్నమాట

వచ్చే జనరల్ ఎన్నికలకు యింకా ముందుగా అభ్యర్థులను ఎన్నిక చేయాలని నిర్ణయానికి వచ్చినందుకు కాంగ్రెసు కార్యవర్గాన్ని మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అభినందించారు జనరల్ ఎన్నికలకు కొంత కాలం ముందుగా మాత్రమే అభ్యర్థులను ఎంచుకోవాలని తమిళనాడు కాంగ్రెసుసంఘం కోశాధికారి శ్రీ కె కామరాజ్ అన్నారు.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్ మాట్లాడుతూ, పార్వతీయ ఎన్నికలకు చాల ముందుగనే అభ్యర్థులను నిర్ణయించడము తొందరపడి నిర్ణయించడమే అవుతుందని అలా చేయటము మంచిదికాదని అన్నారు అభ్యర్థులను కాలంగెండం ముందుగనే నిర్ణయించడం కేరళలో కాంగ్రెసు అభ్యర్థుల విజయావకాశాలకు హానికరమని కేరళ ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వాసు పణిక్కర్ అభిప్రాయపడ్డారు

మహారాష్ట్ర నిజి సి ప్రధాన కార్యదర్శి శ్రీ కె హనుమంతరావు కాంగ్రెస్ కార్యవర్గ నిర్ణయంపట్ల హర్షాన్ని వెల్లడించారు

దేశంలోని ఆర్థిక వ్యవస్థాపరమైన దోరణుల సమీక్షపైన, సామ్యవాద సమాజలక్ష్యాన్ని ఎంతవరకు సాధించామన్న విషయంపైన చర్చను ప్రారంభిస్తూ అఖిల భారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్ దండేకర్ అఖిల భారత కాంగ్రెస్ సంఘం కాలాకు ఆర్థికాభివృద్ధి తీరుతెన్నుల పరిశీలక సంఘం యింతవరకు చేసిన కృషిని వివరించారు ఈ సంఘం నివేదికను న్యూఢిల్లీలో వచ్చేనెలలో జరిగే కాలుగు రోజులపాటు జరిగే అఖిల భారత కాంగ్రెసు సమావేశం పరిశీలిస్తుంది

ధరల నియంత్రణకు సంబంధించి పోలీసుల కారణాలను మొదట తెలుసుకొని, ఆ తరువాత ధరలను అదుపు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ ఎ పి జైన్ చెప్పారు దేశజనాభాలో 82 శాతం వున్న వ్యవసాయదారులపట్ల ఎక్కువ శ్రద్ధ చూపాలని, వారిసమస్యలను మరింత పానుభూతితో పరిశీలించాలని బీహార్ పి సి సి ప్రధాన కార్యదర్శి శ్రీ కమల్ జాన్ తివారీ అన్నారు.

శ్రీ అల్లూరి ఆరోగ్యం

వెల్లూరు, సెప్టెంబరు 19 గత ఆదివారం పక్షవాత క్రిస్టియన్ మెడికల్ కాలేజి ఆస్పత్రిలో చేరిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు పరిస్థితి లో మార్పులేదు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు పేగులకు సంబంధించిన జబ్బులో బాధపడుతున్నారు పేగులలో ఏదో ఆటంకం ఏర్పడిందని డాక్టర్లు పరీక్షలు జరపవలసి తెలుసు వున్నారు కేన్సర్ చికిత్సకు ఇది తగిన కేసేనని భావిస్తున్నారు

కాని ఆ చికిత్సఎప్పుడు జరపాలనేది ఇంకా నిర్ణయించలేదని అస్పత్రివర్గాలు వారు చెప్పారు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎస్ నంజప్పరెడ్డి, వైద్యశాఖ మైరెక్టరు డాక్టర్ కే ఎస్ రావు, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి సంజీవయ్యగారు శ్రీ సత్యనారాయణ రాజును చూచేందుకు త్వరలో ఇక్కడకు వస్తారని తెలుస్తున్నది

"విదేశీ సహాయంలో కోత బాధ్యతారహితమైన పని"

ప్రజాప్రతినిధుల సభ కేటాయింపుల సంఘం చర్యపై శ్రీ కెనెడీ విమర్శ

వాషింగ్టన్, సెప్టెంబరు 19 విదేశీసహాయ కార్యక్రమంలో ప్రతినిధులసభ ఖర్చుల మంజూరు సంఘం సిఫార్సు చేసిన కోతలు "బాధ్యతారహితము, అమెరికాకు దాని మిత్ర రాజ్యాల భద్రతకు, ప్రమాదకరము" అని అధ్యక్షులు శ్రీ కెనెడీ నేటిరాత్రి ఒక ప్రకటనలో హెచ్చరించారు ఈ కోతలు రద్దుపరచాల్సిందిగా కోరారు

"కమ్యూనిజం వ్యాప్తికి వ్యతిరేకంగా ఉపన్యాసాలిస్తూ మరోమూల ప్రపంచంలోని కీలక ప్రాంతాలలో కమ్యూనిజాన్ని కల్లోలాన్ని పారద్రోలడానికి రూపొందించిన కార్యక్రమాలను త్రోసిపుచ్చడంలో అర్థం ఎంత మాత్రంలేదు" అని వివరించారు

విదేశాంగ మంత్రి శ్రీ డీన్‌రస్క్ కూడా తమ్మోలపట్ల తీవ్రాందోళన వెలిబుచ్చుతూ ప్రకటన చేశారు

గురజాడ కవిత

[శ్రీ బోయి భీమన్న]

సౌంతలాభము కొంతమానుక
పొరుగువాడికి తోడుపడవోయ్
దేశమంటే మట్టికాదోయ్
దేశమంటే మనుషులోయ్'

ఆంధ్ర సాహితి స్రవంతి కాలక్రమంలో తీసుకున్న మలుపుల్లో ఆధునికమైన మలుపుకు భగీరథుడు శ్రీ గురజాడ అప్పారావుగారు

శ్రీ కందుకూరి వీరేశలింగంగారు శ్రీ గిడుగు రామమూర్తిగారు శ్రీనివాసయ్యగారు ఆంధ్ర వాఙ్మయ మహా వృక్షానికి ఆయా శాఖలలో మూలపురుషులై వన్నటికీ, సాహితీ స్రవంతిని ఉప్పెత్తుగా పొంగుపెత్తించి నవ్యాంధ్ర సాహిత్యక భావక్షేత్రాలపై స్రవహింపజేసి వాటిని నవనవోన్మేషితం చేసిన మహాకవి శ్రీ గురజాడ ఆయన చేపట్టిన ఉద్యమం వంతతోద్యమంగా సమురద్భవితం అవుతూనేవుంది నేటికీ—

శ్రీ గురజాడ మూడు రంగాలలో విస్తృతి రేకెత్తించిన యుగపురుషుడు అని భాషారంగం, భావరంగం, సామాజికరంగం తమ మూడు రంగాలలోను ఆయన తెచ్చిన విస్ఫోటాత్మక పరిణామాలేమిటో తమ వాడు చదువుకున్న యువతీయువకు లందరికీ తెలిసిందే

కృత్రిమంగా కల్పించబడ్డ సంక్లిష్టతనుంచి ఉద్ధరించిన భాషను సరళతరంచేసి, దానిని వ్రజాభాషగా రూపొందించి, సామాన్య మానవుడు కూడా తన కష్ట సుఖాలను సాహిత్య కళారూపంలో ఎలుగెత్తి పాడుకోవడానికి మార్గం చూపించిన మహా పురుషుడు శ్రీ గురజాడ!

కవిత్వం పలికేది సంస్కృతం, ఆంగ్లం, బెంగాలీవంటి అన్య భాషలలోనేనని అంతకు మించిన ఉన్నతస్థాయిలో తెలుగులో కూడ అది పలుకుతుందని చెప్పి స్వయంగా పలికి చూపిన కార్యవాది శ్రీ గురజాడ!

ఆకాలంలో—పాఠిన్న సమస్య అనేదానికి భావరూపం కూడా లేని ఆకాలంలో మూడ విశ్వాసాలు పరాకాష్ఠయిలో మొత్తం దేశ ప్రజల్ని తమ చీకటి నీడల్లో దాచేసుకున్న ఆకాలంలో—శ్రీ గురజాడ అవలంబించిన అద్భుత దయనైనభిధి ఒక స్రవక్తకేగాని సాధ్యం కాని పట్టిది.

ఈ అన్ని రంగాలలోను ఇంకా అనేక విధాలుగాను శ్రీ గురజాడ తెచ్చిన విప్లవం ఆయన రచనల్లో ప్రతి పాటలోను ప్రతి మాటలోను భాసిస్తూఉంటుంది

'కన్యాశుల్కం' దేశభక్తిగీతం కన్యక బవలరాజకం, పూర్ణమ్మ వంటి రచనలు నిజంగా తెలుగు భాషలోనే అపూర్వాలు ఒక్క తెలుగు భాషకేకాక, స్రవంచంలోని ఏ భాషకైనాసరే అవి అమూల్యాలంకారములే.

మహాకవి స్వీకరించిన సాహితీ స్రక్రియ అన్నింటిలోను నవ్యత ప్రస్ఫుటిస్తుంది ప్రతి స్రక్రియలోను పరిపూర్ణత్వాన్ని సాధించారాయన తెలుగు నాటక సరిత్రలో కన్యాశుల్కం కొత్త శకాన్ని ప్రారంభించింది కథా సంవిధానంలో పాత్రచిత్రణలో, శైలిలో భాషలో—అన్నింటిలోను ఇది విశిష్టస్థానాన్ని సమకూర్చుకున్నది. స్రవంచస్థాయిలోనే మేటి నాటకంగా నిలువగల అర్హత దీని కున్నది కన్యాశుల్కం తెలుగు నాటకం కావటం ఆంధ్రులకు గర్వకారణం

కథానిక రచనలో కొత్త పుంతలు త్రొక్కి ఆణిముత్యాలవంటి కథలను అందించారాయన నేటి కథానిక మాతృకను కల్పించినవాడు శ్రీ గురజాడే అనవచ్చు గేయ రచన కాయన చక్కటి ఒరవడి పెట్టారు చిన్న చిన్న పదాలు తియ్యటి కవితా కాలువారినై ఆయన రచనల్లో నూతన దృక్పథానికి, సంస్కరణాభిలాషకు భావ పరంపరకు భాషామాధుర్యానికి ఆటపట్టులవి.

మతం వేర్లతేను యేమోయ్?
మనము ఒకటై మనమలంటే
జాతియన్నది లేని పెరిగి
లోకమున రాణించునోయ్!

అని దేశభక్తి గేయాలలో విశ్వమానవ సౌభ్రాతృత్వ గానం చేశారాయన

దేశభక్తికి ఆయన నిర్వచనం —
స్వంతలాభం కొంతమానుక
పొరుగువారికితోడు పడవోయ్
దేశమంటే మట్టికాదోయ్
దేశమంటే మనుషులోయ్!

పూర్ణమ్మ ఒక అపూర్వసృష్టి మహాకవి గేయకవితా ప్రాణవాయికి ఇది చక్కటి ఉదాహరణ

నలుగురు కూర్చొని నవ్వేనేలనె
నాపేరాకతరి తలవండి
మీమీ కన్నులిడ్డల నాకతెకు
ప్రేమను నాపేరివ్వండి

అన్న మాటలలోని కరుణరసం,

మంచి చెడ్డలు మనుజులందున
ఎంచి చూడగ రెండె కులములు
మంచియన్నది మాళియైతే
మాలనే అగుదున్'

అన్న రచనలోని సంస్కరణ దీక్ష, జగద్విదితాలు

పట్టుమేలే రాజాలయితే
రాజునేలే దైవ మకుండదా?
పరువు విలువను పెరుగుమా-మీ
కేల కలుగదొకో?'

అని తనవారిని హెచ్చరిస్తూ కన్యకరాజును ధిక్కరించి

పట్టుమేలే రాజాలైతే
పట్టు నవ్వరు డంటూ చేసిన పిలుపును అత్యద్భుతం ఇట్టి ధీరోదాత్త రచన మహాకవికే సాధ్యం

శ్రీ గురజాడను గురించి ఇంతవరకూ అంతగా ప్రచారంలోకిరాని అద్భుత విషయం ఆయన భక్తి ప్రవత్తులు ఆధ్యాత్మిక జీవితంలో ప్రాథమికదశ అయిన విగ్రహారాధనమ తదితర మూఢవిశ్వాసాలను ఆయన వింతగా విమర్శించినా ఆయన రచనలన్నిటిలోను నిరంతరమైన అంతర్వాహినిగా ప్రవహిస్తున్న ఆధ్యాత్మికశక్తి ఆదితీయమైనట్టిది ముఖ్యంగా 'నీలగిరి' పాటలో ఆయన భక్తి ప్రవత్తులు పరాకాష్ఠయై వందుకున్నట్టివి

వెన్నుని శిగ సమరియున్న
వేల్పుతరువు విరులమాడ్కి
ఉదక మందలమున సుమావళి
యర్పన
కోటిగుణితమై—కోరిక లీడేర్చును'
ఆశ్రిత వరదు—దండికారమణు'
బాలచంద్రమౌళి—భక్తికి వెదమెచ్చి
రాజరాజవుత్రి—రాజ్యనన్నులకొండ
యాంబ్రలోచనగాత—వధిక సౌఖ్యము
లిచ్చు'

ఇలాంటి ఉదాహరణ లెన్నయినా పేర్కొనవచ్చు

ఈ నీలగిరి పాటల్లో మనకు కనిపించే మరొక ప్రధాన విషయం మహారాణి అప్పలకొండయాంబాదేవి వారిపట్ల శ్రీ గురజాడకుగల భక్తి ప్రవత్తులు శ్రీ గురజాడకు మాతృదేవత వంటిది మహారాణి అమె శ్రీ శ్రీ ఆనందగజపతి విజయరామగజపతి అలక రాజ్యేశ్వరి దేవి అప్పలకొండ యాంబాదేవి, వీరందరికీ అప్పటికినా వ్యవహార దర్శకుడుగా అద్వితీయ ప్రతిభా విజ్ఞతలను ప్రదర్శించి, సమకాలికులో కనీవినీ పర్వకాలాన్నా, మార్గదర్శకుడైన మహామేధావి శ్రీ గురజాడ

అంతటివాడైన శ్రీ గురజాడ విశాఖపట్టణంజిల్లాలోని రాయవరంగ్రామంలో దుందుభినామసంవత్సర భాద్రపద బహుళ త్రయోదశి ఆదివారంనాడు జన్మించారు ఇంగ్లీషు సంవత్సరమానంలో అది 21—9—1862 కు సమానం అవుతుంది. రాయవరంగ్రామం ఎలమంచిలి తాలూకాలో ఎలమంచిలికి సమీపాన 6 మైళ్ళదూరంలోవుంది ఆకాలంలో రాయవరం మునసబుకోరు లో శ్రీ గురజాడ మాతామహులైన శ్రీ గొడవర్తి కృష్ణయ్యపంతులు గారు హెడ్‌క్లార్కుగా ఉండేవారు. మాతామహుల గృహంలో పుట్టారు శ్రీ గురజాడ

విజయనగరం కాలేజీలో చదివి బి ఎ డిగ్రీ పొందారు అంతకుపూర్వం కొంతకాలం ఆ తరువాత కొంతకాలం ఉపాధ్యాయులుగాను, ఆ తరువాత కొంతకాలం అక్కడ డివ్యూటీ కలెక్టరు ఆఫీసులో గుమాస్తాగాను, ఆ తదుపరి విజయనగరం మహారాజావారి కళాశాలలో లెక్చరరుగాను పనిచేసి ఆ సీమ్మట అనగా 1896 నుంచి విజయనగరం మహారాజావారి ఆంతరంగిక కార్యదర్శిగా పని చేశారు. శ్రీ శ్రీ ఆనందగజపతి మహారాజావారికి శ్రీ గురజాడ మహాకవికి వయోభేదం సుమారుగా 12 సంవత్సరాలు శ్రీ మహారాజావారి జననం 1850 శ్రీ గురజాడవారి జననం 1862 శ్రీ మహారాజావారివిర్యాణ సంవత్సరం 1897 శ్రీ గురజాడవారి నిర్యాణ సంవత్సరం 1915

ఆంధ్ర సాహిత్య చరిత్రను పర్యాలోచించి చూచినట్లైతే ఆమె ఎక్కువభాగం రాజాజులు అయిన శ్రీ పట్టం చిన సీతారామస్వామి గారు కూడా శ్రీ గురజాడవారి వ్యావహారిక భాషా ఉద్యమాన్ని వ్యక్తిగతంగా ప్రోత్సహించారని నేను గురజాడ శత జయంత్యుత్సవాల సందర్భంలో విజయనగరం వెళిచప్పుడు శ్రీ పసంతరావు (బ్రహ్మజీరావుగారు చెప్పగా విన్నాను.

ఉద్దండులైన గ్రాంధికభాషా పండితులు కూడా కాల పరిణామాలను ప్రజా హృదయాలను ఎంత మాత్రంగా గుర్తించగలుగుతారో—అందుకు ఇదొక ఉదాహరణ. తాము మారలేకపోయినా మారేవారిని ప్రోత్సహించడంలోనే పుట్టిన ఘనులైన వారి ఘనత

బహుముఖీయమైన ఆయన మేధాకృషి ఫలితంగా శ్రీ గురజాడవారు అనంతమైన కీర్తి ప్రతిష్ఠలను మహారాజుల మహారాణుల ప్రశంసలను, ప్రజల ఆదరాభిమానాలను అర్జించుకొన్నప్పటికీ ఆయన కోల్పోయిన దొకటి ఉన్నది అది ఆరోగ్యం

ఆయన బాల్యంనుంచి కూడా అస్వస్థ శరీరులు తరుచు, వ్యాధిగ్రస్తులుగానే ఉండేవారు అయన 33 వ ఏట బరువు 78 పౌనులు మాత్రమే ఉండేవారంటే ఆయన శరీర స్థితిని గురించి మనం వూహించుకోవచ్చు. కొంచెం పెద్దలాగు, కోటు భరిస్తే ఆయనను ఆ కోటులేబులో పెట్టుకొని పోవచ్చు నన్న విధంగా ఉండేవారని శ్రీ బ్రహ్మజీరావుగారన్నారు

శ్రీ గురజాడవారు ఆంధ్ర సంస్కృత, ఆంగ్ల సాహిత్యాలలో విశేషంగా కృషిచేసి వాటిలోతుల్ని అవగాహన జేసుకున్నవారు. తెలుగులోపలెనే ఆంగ్లంలో కూడా ఎన్నో రచనలు చేశారు

చారిత్రక పరిశోధకునిగా కూడ ప్రసిద్ధి గాంచినవారు శ్రీ గురజాడ.

మేనమామ ఆట వెంటిలో శ్రీ గురజాడ ముత్యాలు

గురజాడకవి శతజయంతి ఉత్సవాలు నేటినుంచి రాష్ట్రమంతటా జరుగుతున్నవి ఆ సందర్భంలోనే గురజాడ కవితను పర్యాలోచన చేస్తున్న ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము

స్థానంలో పెరిగి పెద్దదైనట్టిదే. ఎప్పుడో పరములో సిద్ధపాస్తులు. ముత్యాలపరం వంటి మక్కు ఆయన ప్రస్థ దానికి అత్యంత ప్రముఖమైన వర్ణాంగముందరమైన కళాకృతిగా దానిని అతిమంతుకు తీసుకువెళ్లారు కూడా

ఆయన కవితా రచనలు తక్కువైనా వాటిని చిన్న చిన్నవే అయినా ఒక్కొక్కటి, ఒక్కొక్క రసానికి ఒక్కొక్కదానికి బ్రహ్మాస్త్రమైన మహా సమర్థులే ప్రాయవన్నా. 'కన్యాశుల్కం' ఒక అధునిక బ్రహ్మాస్త్రరామే

సమాజంలో సంస్కారంలో అభ్యుదయ దృక్పథంలో సాహితీ సమున్నతంలో రచయిత్రి వంటి స్రవచనయంలో ఆధ్యాత్మిక లక్ష్యసిద్ధిలో శ్రీ గురజాడ మాటికి మాటికి మాకుపొల్లు భారతీయుడు భారతీయ మహర్షి అట్టి సాహితీ స్రవక్తను తోడుపడగా గలిగిన విజయనగర సంస్థానం ధన్యం ఆనందగజపతి, గురజాడ అప్పారావు ఈ ఇద్దరూ సమ్మసాహితీలోకానికి మార్గదర్శకులు.

కన్యాశుల్కం కాందుభట్టీయం, బిల్హణీయం వ్యాసావలి కథానికలు, వివిధ విషయాలతో కూడిన ధైరీలు లేఖలు, ముత్యాల సరములు, కానులు, అమరరాజకులు, కన్యక, డామన్ పితియము, పూర్ణమ్మ, మణిషి, దేశభక్తి, దిగంబరగీతు, అంగదేశపుత్రము, మిలుగురులు కోట్టు పిలగిరిపాటలు తెలు, ఇంగ్లీషు భాషల్లో పూటచేద్యమేమి చెబుదు, ఉమా పతియర్పన వాటిమాటు, లేదోకోమంత్రయులు విత్తరువుమాడ, మాలుల మబ్బులు, పువ్వు లాదికలు, మెరువులు, మళ్ళద్ర, 1

నాగార్జునసాగర్ రెండోదశశూన్యమే గాక మొదటిదశకుకూడా ముప్పే'

గుల్జారీనివేదిక సర్వానర్థమని వావిలాల హెచ్చరిక. శ్రీశైలంప్రాజెక్టు నామమాత్రమైపోగల ప్రమాదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు సెప్టెంబరు 20:

'1951 ఒప్పందానికి నీళ్ళు తోడిన గుల్జారీ సంఘ నివేదికను తుంగలో తొక్కాలని కేంద్ర ప్రభుత్వంపై మనము వత్తిడి చేయాలి ఈ నివేదికకు ప్రధాన వుద్దేశం సాంకేతిక విషయాల ప్రాధాన్యంకన్నా రాజకీయాలే ముఖ్యంగా కనిపిస్తోంది ఈ నివేదికనే మనము వప్పుకుంటే నాగార్జునసాగర్ రెండోదశ లేకపోగా మొదటి దశకే మొప్పం వస్తుంది కృష్ణాడెల్టా వంటకు నీరు హానీ హానీగా సరిపోవచ్చు నాగార్జునసాగర్‌దగ్గర విద్యుత్ వుత్పాదనకు అవకాశం వుండదు శ్రీశైలం ప్రాజెక్టు నామమాత్రమే అయి పూర్ణ ప్రయోజనాన్ని ఇవ్వజాలదు అని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య తెలియజేస్తున్నారు

శ్రీ గోపాలకృష్ణయ్య ఇల్లా వెలుతున్నారు -

'1951 లో కృష్ణా గోదావరి నదీ జలాల పంపకాన్ని సూర్య జరిగిన నప్పందం భౌగోళికపరిస్థితి నిర్మాణంవల్ల కూడిన ప్రాంతాల అవసరాల దృష్ట్యా చిన్న చిన్న సర్దుబాట్లు చేసుకోవాలి గాని 25 ఏళ్ళదాకా మార్పుచేయకోరాదు ఈ దృష్టిలోనే కేంద్ర జలవిద్యుత్ మండలి వారు కృష్ణా నదీ జలాలను ఆంధ్రలో ఈ విధంగా కేటాయించారు అమలులో వున్న ప్రాజెక్టులకు 304 యూనిట్లు నిర్మాణంలో వున్న వాటికి 63 యూనిట్లు ముందు నిర్మించబోయే వాటికి 617 యూనిట్లు అయితే మహారాష్ట్ర మైసూరు ప్రభుత్వాలవలె డబల్ 1951 నప్పందాన్ని మార్చాలనే వుద్దేశంతో కేంద్ర గుల్జారీ సంఘం నియమించారు అని చక్కగా చేశారని వారు యిచ్చిన నివేదికాంశాలమూర్తి తెలిసి పోయింది!

'గోదావరి నదీజలాలను 100 యూనిట్లవరకు కలించవచ్చునని కొందరు ప్రముఖులు అభిప్రాయపడినే గుల్జారీ సంఘం 800 యూనిట్లవరకు తీసుకోవచ్చునని చెప్పినట్లు తెలుస్తోంది గోదావరిపై వెంకటాపురం తాలూకా అంబాలా వద్ద ఒక బరాజ్ కట్టి నాగార్జునసాగర్ ఎడమకాల్వతో అక్కడినుంచి వచ్చేకాల్వను వైరా ప్రాంతములో కలపమన్నారట రెండో బాణ్ బోలవరం దగ్గర కట్టి ఆ కాల్వను ఇబ్రహీంపట్నం దగ్గర కలపవచ్చునన్నారట ఇవి వ్యయ నిర్మాణాలకు 1651 ఒప్పందం 617 యూనిటు మనకు కేటాయించగా గుల్జారీ కమిషన్ దాని 800 యూనిట్లకు తగ్గించినట్లు తెలుస్తోంది కృష్ణానదీ జలాలు ఆంధ్రకు నాగార్జునసాగర్ వివిధ యోజనతో అంతమై ఆదికుడ మరో డాంకటి నాగార్జునసాగర్ డాంఎత్తు 590 నుండి 535 తగ్గించాలన్నారు ఇంగువల్ల నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండోదశ మన్నా చుట్టడమేగాక ప్రథమదశకే ప్రమాదం వచ్చింది 82 లక్షల ఎకరాలకు కాకుండా అవుతుందనుకున్నచోట 8 లక్షల ఎకరాలకు మించి ప్రయోజనం కలగదంటోంది నాగార్జునసాగర్ కుడి కాల్వ 21 000 వేల క్యూసెక్కుల ప్రవాహానికి అనువుగా రూపొందదు అందువల్ల ఇప్పుడు కట్టిన కాలువలోకు పెంచ్చు, వంతెనలు వృథా వ్యయం క్రింద లేలిపోతున్నవి ఏదారిద్ర్యంక్రింద గిరిజనులు, కొండదారిలో పాదిలి, కనిగిరిప్రాంతాలకుగూడా ఈ ప్రాజెక్టు లాభించాలని ఖోస్లా సంఘం సూచించినదో ఆ ఉద్దేశం నెమ్మదియైపోయి పది కుడికాల్వ 50 మైళ్లదాటాక పంట కాల్వ పిల్లకాలువలు దిగి వారి పొలాలకు ఇచ్చేటట్టు చేసే ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం లోగడ 50 మైళ్ళదాటి మేము చెప్పేదాకా పని పొగిలకండి అని అడ్డంకు చెబుతుంది కుడికాల్వకింద వారి ఎంటకు అవకాశం వుండదు కుడికాల్వలో ఎప్పుడు కేవలం క్యూసెక్కుల ప్రవాహం పోయేందుకు అక్కడి పంటలు ప్రత్యామ్నాయ పద్ధతిని అరదడ పంటకే వుపయోగిస్తాయి వారికోసాలో పండించుకోవచ్చునని గుల్జారీ సంఘం చెప్పిందట నాగార్జునసాగర్ విద్యుత్పత్తి కాకపోయినా కుడికాల్వ ఎడమ కాల్వ ఇవి రెండూ ఉపయోగపడేవి అవి

రిష్టార్థి ఉబ్బసం హామాలయన్ మూలికా తీరపాయనంతో (లీ5)13-10-62కార్నివాడు. పుచ్చుకుంటే ఉబ్బసం రొమ్ముపడిం పూపిరాడకపోవుట, మొదలైన పూర్తిగా వదుముగుమ జాబులుబుంగ్గిమలో వాయండి
Manager SHRI MAHATMA SIDH BABA SEVA ASHRAM P O Ch trakot U P

ఏ ఇ పుల్‌పోర్ (ఇండియా) ప్రైవేట్ లి
FPY-56-TEL

పోల్ ఏజెంట్లు దాదా & కంపెనీ
86 సైదాపేట్ కన్నాయకన్ వీధి మద్రాసు-3

విజయవాడకు పంచినీ... మంచిగా నీరు పథకాలు

ఇంజనీర్ల వైఖరిపై కె ఎల్. రావు విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ సెప్టెంబరు 17 విజయవాడలో మంచినీటి పరిఖల భూగర్భ మురుగునీటి పథకాలను అమలుచేయడంలో ప్రజారోగ్య ఇంజనీరింగ్ శాఖలు ఎంతో విరక్తుల్లాగా వ్యవహరిస్తున్నాయని పార్లమెంటు సభ్యుడు డాక్టర్ కె ఎల్ రావు నిశితంగా విమర్శించారు.

విజ పాయింట్ లేదు ఇండియన్ పెడిక్ అసోసియేషన్ పట్టణశాఖను ఏర్పాటుచేసి రిఫ్రెషర్ కోర్సు ప్రారంభిస్తూ అయన పైవిధంగా అన్నారు. మంచినీటి పరిఖరాలు ఉపయోగించే ఫిల్టర్లను ఏర్పాటుచేయడం లేదు. యింతే కాదు అవి పనిచేయడం కూడా దురదృష్టకరమైన సంఘటనా దేయంలేదు పురపాలక సంఘం వారు ఎట్టగంగా నిధులు పాయిఖానాలంతో ఎడపకుండా ఫిల్టర్లు ఏర్పాటుచేయాలని ప్రజారోగ్యశాఖకు విన్నవించినా దీనికి కేంద్ర అధ్యయనం పెట్టగా పదిలక్షలు ఈ సలహార్లు విషయంలో పాత్ర తప్పనిసరి నృధాఅయ్యాయి. నేడు పట్టణాన్ని జబ్బు లోకి నూటికి 70 వంతులు పరిఖరాలు త్రాగేందుకు మంచినీటి పరిఖరాలు చేస్తే అయంపేయబడ్డ ఇంగువల పిలే వంతి తిరిగి నీటి పరిఖరాలు, మురుగునీటి పథకాలను అమలు చేయవలసి ఉంది.

విద్యాశాస్త్రంలో పరిశోధనకు ఒక బాస్ గ్రాడ్యుయేట్ కేంద్రాన్ని విజయవాడలో నెలకొల్పడానికి కృషి చేయవలసిందిగా పార్టీ పెంటు భ్యుడు డాక్టర్ కె ఎల్ రావు డాక్టర్లను కూడా కోరారు.

విజ్ఞ పాయింట్ లేదు ఇండియన్ పెడిక్ అసోసియేషన్ పట్టణశాఖ ఏర్పాటుచేసిన మూడవ రిఫ్రెషర్ కోర్సు ప్రారంభోత్సవం జరగుతూ అయన పైవిధంగా అన్నారు. జాతీయ సంఘ అధ్యక్షులు డాక్టర్ అనేక క్రొత్త విషయాలను పరిశోధన చేయవలసి ఉన్నదికాని, అంగీకరించి, అల్లా, కుంచినీరు లేదందుకా పనిచేస్తే పైఖాయిడ్ కలరా వంటి జబ్బులకేవారు అధిక కాలాన్ని వినియోగించవలసి వస్తుందన్నారు. ఇండియాలో ప్రతి పలుగురిలోను ఒకరు పైఖాయిడ్ పనికి గురిఅవుతుండగా, పైఖాయిడ్ వల్ల బాధపడేవారు ఏడెక్ లక్షలు ఒక్క రైలా చేరిన్నారు.

విజ్ఞ ప్రధానంగా "ఎలర్జీపై గోష్ఠి జరిగింది. దీనిలో గుంటూరు వైద్యకళాశాలలోని పలువురు ప్రసిద్ధ వైద్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 12 ప్రసంగాలు జరిగాయి. ప్రతి ఆదివారం ఒక్కొక్క ప్రసంగం ఉంటుంది.

గుంటూరు వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగన్నాథరెడ్డి గోష్ఠిని ప్రారంభిస్తూ "ఎలర్జీ" పద విజ్ఞానం అర్థాన్ని తెలియచేసారు. మాత్రమే అవగతంచేసికొన్నారన్నారు. మొత్తం 90 మంది పాల్గొనగా 20 మంది మాత్రమే యీ సంఘంలో సభ్యులుగా చేరారు. వైద్యులంతా సంఘంలో చేరాలన్నారు.

శ్రీ ఆగాఖాన్

హైదరాబాదు, సెప్టెంబరు 19 ప్రపంచమత గురువులలో వున్న ఆగాఖాన్ సెప్టెంబరు 20 న ఇక్కడికివచ్చి రెండు రోజులు వుంటారని ఆ సంస్థల్లోని తెలుపుతూగారు. భోజ ఇస్మయిలియా తెగకు 49 వ ఇమాముగా వుంటున్నారు. ఆగాఖాన్ ప్రభుత్వ అతిథిగా వుంటారు.

రాష్ట్రవార్తలు

రామలింగమ్మ ప్రాథమిక పాఠశాల

నూతన భవన ప్రారంభోత్సవం

పెద్దకడుబూరు సెప్టెంబర్ 12 శ్రీమతి రామలింగమ్మ ప్రాథమిక పాఠశాల భవనానికి కర్నూలుజిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ మద్దూరి మబ్బారెడ్డి నేడు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు కోసిగి శాసన సభ్యుడు శ్రీ పి ఎ సత్యనారాయణ అధ్యక్షత వహించారు. శ్రీ ఆర్ శివరామిరెడ్డి జిల్లా పరిషత్ అధ్యక్షులకు స్వాగతవచనం సమర్పించారు.

శ్రీ ఎం మబ్బారెడ్డి 90 పండ్ల వృద్ధులైన శ్రీమతి రామలింగమ్మకు పూలమాల వేసి జాతీయ ఉద్యమంలో ఆమె చేసిన కృషిని ప్రశంసించారు. అప్పిరి సమితి అధ్యక్షుడు శ్రీ కె పి తిమ్మారెడ్డి మాట్లాడుచూ కాంగ్రెసు ఉద్యమమునందు పెద్దకడుబూరు గ్రామానికిగల పేరు ప్రతిష్ఠలకు కారణభూతులైన శ్రీమతి రెడ్డి రామలింగమ్మ శ్రీ కె వెంకటరెడ్డిగార్ల సేవ మరువరాని దన్నారు. ఈ ప్రాంతంలో రాజకీయ చైతన్యాన్ని యినుమడింపజేయుటకు 1938 లో తుంగభద్రస్టేషన్‌దగ్గర దేశోద్ధారక వాగీశ్వర రాయ నగర నిర్మాణము గావించి రాయలసీమ పర్యాటకులు దిల్లీలను ఒకటిగాజేసి జాతీయోద్యమానికి దోహదమిచ్చిన సంగతి మరువరాదన్నారు.

పెద్ద కడుబూరు గ్రామంలో 1938 నుండి నడుపబడుచున్న శ్రీ దేశోద్ధారక గ్రంథాలయం ప్రక్కనే శ్రీమతి రామలింగమ్మ ప్రాథమిక పాఠశాల భవనం నిర్మించబడినది. క్రియుతులు ఎం హనుమంతరెడ్డి కె వెంకటరెడ్డి (ఆర్ డి ఒ) పి బాలమల్లిఖార్జాం (బి డి ఒ) సభాధ్యక్షులు ఉపన్యసించారు. శ్రీ కె వెంకటరెడ్డి వందన సమర్పణ చేశారు. (స్వ వి)

పుల్లేటికుర్రు హైస్కూల్ 6 వ ఫారం ప్రారంభం

ముంగండ సెప్టెంబర్ 10 పుల్లేటికుర్రు ఉన్నత పాఠశాలలో ఈ సంవత్సరమునుండి హైస్కూల్ తరగతిని ప్రారంభించారు. హైస్కూల్ తరగతి నూతన భవనానికి శ్రీ మంతెన వెంకట సుబ్బరాజు (ఎం ఎల్ ఎ) గత మాసం ప్రారంభోత్సవం చేశారు. శ్రీ తల్లాప్రగడ చంద్రయ్య ఇచ్చిన విరాళంతో నిర్మించిన రంగస్థలం వేదికకు శ్రీ గడ్డం మహాలక్ష్మి (ఎం ఎల్ ఎ) ప్రారంభోత్సవం చేశారు. అతిథులకు శ్రీ ఆకెళ్ల వెంకటకృష్ణ సోమయాజులు స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ దొక్కా సుబ్బారావు అధ్యక్షత వహించారు. వివిధ పోటీలలో గెలుపొందిన బాల బాలికలకు శ్రీ తల్లాప్రగడ చంద్రయ్య బహుమతులు పంచారు. పాఠశాల పాలకవర్గ కార్యదర్శి శ్రీ పక్కలంక కైలాసనాథశర్మ వందన సమర్పణ గావించారు. (స్వ వి)

రాష్ట్ర బాలభట సమావేశం

బందరు, సెప్టెంబర్ 14 ఆంధ్ర రాష్ట్ర బాలభట సమావేశం 19 3 జనవరి 5 నుంచి 11 వరకు బందరు జరపాలని నిర్ణయించారు. బాలభట కమిషనర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం పి పాయ్, గవర్నర్ శ్రీ పరిగే ఈ సమావేశంలో పాల్గొనగలరని తెలుస్తున్నది.

వివిధ జిల్లాలకు చెందిన మూడు వేల మంది బాలభటులు, అధికారులు పాల్గొనే ఈ కార్యక్రమం అంతా జిల్లా బాలభట సంఘం ఆధ్వర్యాన జరుగుతుంది. ఈ మధ్యన ప్రభుత్వం ఇచ్చిన 10 ఎకరాల బాలభట మైదానంలో ఇందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లా సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్ ఎ కరీం తగిన సహకారాన్ని ఇవ్వాలని అందరికీ విజ్ఞప్తి చేశారు.

అధికార భాషగా ఇంగ్లీషు ప్రాబల్యం

రాష్ట్రభాషా సమ్మేళన్ వ్యతిరేకత

(వ్యక్తిగత విలేఖరి)

గుంటూరు సెప్టెంబరు 11 : ఆంధ్రప్రదేశ్ భారతీయభాషా సమ్మేళన్ కన్వీనరు శ్రీ జి వి ఎల్ నరసింహారావుగారు ఇక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రసంగిస్తూ భారత ప్రభుత్వ భాషా విధానాన్ని తీవ్రంగా విమర్శించారు. ఢిల్లీలో ఇటీవల డా రమణీయర్ ఏర్పాటు చేసిన అఖిల భారత భాషా సమ్మేళన్‌కు హాజరులయి అచ్చట చేసిన తీర్మానాలు ఆంధ్రప్రదేశ్‌లో తీవ్రంగా ప్రచారంచేసి ప్రతి పట్టణములోను ఒక భాషా కమిటి ఏర్పాటుచేసి త్వరలో ఆంధ్రప్రదేశ్ భాషాసమ్మేళన్ ఏర్పాటు చేయాలనే సంకల్పం ప్రకటించారు.

ఈ సందర్భంలో శ్రీ నరసింహారావుగారు ఇలా అన్నారు — స్వరాజ్యంవచ్చి 12 సంవత్సరములయినా భారతీయ భాషల విషయంలో రాజ్యాంగంలో ఇచ్చిన హామీలు అమలు జరుపలేదు. ప్రథమ భాషా కమిషన్ చేసిన సూచనలను పాటించకపోగా రెండవభాషా కమిషన్ ఏర్పాటు చేయక రాజ్యాంగాన్ని అగౌరవపరిచారు. పైపెచ్చు ఇంగ్లీషును అధికారభాషగా చేయాలని అప్పుడు ఆలోచిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడ ఇపుడు కేంద్ర ప్రభుత్వము అడుగుజాడల్లోనే నడుస్తున్నది. ఇంతవరకు ఆంధ్రభాషను పరిపాలనాభాష చేయలేదు. మీదు మిక్కిలి 3 వ తరగతిలో ఇంగ్లీషు విద్యంధ పాఠ్యాంశంగా ప్రవేశపెట్టడంచేసి పై విధానాన్ని ఋజువు చేస్తున్నది. బర్లిందు ఇండోనేషియా ఇజ్రయేల్ వంటి దేశాలు తమ భాషలనే అందులో కొన్ని మాతృభాషలని తలచబడినా అధికార భాషలుగా చేసుకోకలిగినపుడు రష్యా చైనా జపాన్ జర్మనీ ఫ్రాన్సు మొదలగు దేశాలు ఇంగ్లీషు సహాయం లేకుండా ఆధునిక శాస్త్ర విజ్ఞానంలో ఎంతో అభివృద్ధి సాధించుకోకలిగినపుడు భారతదేశం ఈ రెండు పనులు సాధించుకోలేదనుకోటం మన అవిశ్వాసం వకటేంచుకోటమే.

మన భాషం అభివృద్ధి వ్యక్తం అవుతున్నట్లు వారినింపాదన వారి ఉపయోగం మొదలగు అంశాలమీద ఆధారపడిఉంటుంది. మన భాషలు అభివృద్ధిఅయిన తరువాతనే ఇంగ్లీషును మార్చకుందాం అని చెప్పటం ముందు ఈత నేర్చుకో తరువాత నీటిలో దిగుదువు గాని అని చెప్పినట్లవుతుంది.

భారతీయ భాషా సమ్మేళన్ కేంద్రంలో రాజ్యాంగాన్ని గౌరవించాలని రాష్ట్రాలలో వెంటనే మాతృభాషను అధికార భాషలుగా అమలు జరపాలని కోరుతున్నది.

సెలెక్ట్. (మద్రాసు)లో నేటినుండి
రోజూ మా 2 45; మా 6-15; రా 9-45 గం॥ లకు
* వైజయంతిమాల * కిశోర్‌కుమార్ * నజీర్ హుసేన్
* ఉల్లాస్ * రమాల్ పటేల్‌తో
'రంగోలి'
సంగీతం: శంకర్ జైకిషన్
ఆదివారం ఉ॥ 10 గంటలకు తల్లి ప్రేమ (తెలుగు)

సెంచరీ మిల్సు
వంశపారంపర్యంగా ప్రకటించుచున్నారు
వారి ప్రసిద్ధమైన శ్రేష్ఠమగు గొడుగు గుడ్డ
తిరుగు ప్రయోజిత స్థాపితమైన లభించును
బాంబే డైయింగ్ & (మ్యానుఫాక్చరింగ్) లిమిటెడ్
బాంబే మ్యూచ్యుయల్ ఎసెన్స్
17 నేపియన్ సీ రోడ్ బొంబాయి-1
ఓసవాల్ అంబ్రెల్లా మేన్యుఫాక్చరింగ్ కం
573 మ్యా హనుమాన్ లేన్ బొంబాయి-2
మురాత్‌మల్ కపూర్‌చంద్
61 63, మ్యా హనుమాన్ లేన్ బొంబాయి-2
షా పూహాజీ భికాజీ అండ్ కం
రాప్సీ బిల్డింగ్ వస్త్ర స్టోరీ ప్రెస్సెస్ స్ట్రీట్ బొంబాయి-2
నాగరాజ్ చందన్‌మల్ అండ్ కం 38 ఎలిట్ వాడి బొంబాయి 2
మా సుప్రసిద్ధ రకములు
3005 ఎమ్ 6871/ఎమ్ 6876/ఎమ్ : 7524/ఎమ్
1027/ఎమ్ / 1007ఎ/ఎమ్ 1015/ఎమ్ 1005/ఎమ్
1093/ఎమ్ 999 8888
ది సెంచరీ స్పిన్నింగ్ అండ్ మేన్యుఫాక్చరింగ్ కం లిమిటెడ్ బొంబాయి-1
NPS-CM/111

ఉషా కుట్టు మిషీన్ అత్యంత పాంధనీయమగుటకు కారణం దాని అధునిక నిర్మాణము నమ్మకమైన పనితనము మిషీను విడి సామాన్లు సులభంగా దొరుకుతాయి ఒకదాని భాగం మరొకదానికి అమర్చు కోవచ్చు మిషీన్ కొన్న తరువాత ఉషావారు ఇచ్చే సేవ అమోఘం ఈ మిషీన్‌తో శ్రమ లేకుండా పని చేయ వచ్చని 60 దేశాలలోని వారి మనుషులు ఉద్ఘాటిస్తున్నారు. నేడు కుట్టడం అంటే ఎంతో వరదా

ఆకర్షణీయమైన మా వాయిదా కొనుగోలు పద్ధతిని గురించి మీ సమీపంలో వున్న ఉషా డీలరును సంప్రదించండి

ఉషా న్యూయింగ్ మిషీన్లు

ది హెవీ ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా-81

మెసర్సు ఉషా సేల్సు ప్రైవేట్ లిమిటెడ్ 120 ఆర్మీనియన్ వీధి మద్రాసు-1
మెసర్సు పి ఎల్ మల్‌హోత్రా 1, మలోని రోడ్ టి నగర్ మద్రాసు-17
షరతులేని ఉచిత ప్రదర్శనకు మీ సమీపమందలి ఉషా డీలర్లను సంప్రతించండి.


ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ చిత్రం • కులగోత్రాలు • 5 వవారం • నిర్మాత ఎ.వి.సుబ్బారావు • దర్శకుడు ప్రత్యగాత్మ
నవయుగ విడుదల

Printed and Published for Nageswera Rao Estates (Private) Ltd., by S Radhakrishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty Street Madras-1 Editor S Sambhu Prasad Phone Madras 22244 & 21747 Hyderabad 5703